RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక


www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 | సంచిక : 114 | మంగళవారం, జూన్ 4, 2024 | పేజీలు : 4

### జమ్ముకశ్మీర్‌లో కాల్పులు...
## పట్టుబడ్డ ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు

శ్రీనగర్ : జమ్ము కశ్మీర్ లోని పుల్వామా జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య సోమవారం కాల్పులు జరిగాయి. ఉగ్రవాదుల ముందస్తు సమాచారంతో భద్రతా బలగాలు, పోలీస్‌లు పుల్వామా లోని నెహామా ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.
దీంతో ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులు జరపగా, వారిని ఎదుర్కొని భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఈసమయంలో లష్కర్ తొయిబా రెసిస్టాన్స్ ఫ్రంట్‌కు చెందిన ఇద్దరు కమాండర్లు రాయిస్ అహ్మద్, రియాజ్ అహ్మద్‌లు పట్టుబడ్డారు. మే 7న జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందిన సంగతి తెలిసిందే.


# ఎన్‌డిఎకు 340 పైగా సీట్లు





న్యూఢిల్లీ: అత్యధిక ఎగ్జిట్ పోల్ జోస్యాలకు అనుగుణంగా ఢిల్లీలోని బుకీలు అధికార బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ లోక్‌సభ ఎన్నికల్లో 340 పైగా సీట్లు సాధిస్తుందని, ప్రతిపక్ష ఇండియా కూటమికి సుమారు 200 సీట్లు వస్తాయని భావిస్తున్నారు. ఢిల్లీలో బుకీలు, పంటర్ల లెక్కల ప్రకారం, ఎన్‌డిఎ 341, 343 మధ్య సీట్లు సంపాదించవచ్చునని, ఇండియా కూటమికి 198, 200 మధ్య సీట్లు రావచ్చునని బుకీ నెట్‌వర్క్‌లో పని చేస్తున్న ఒక ప్రతినిధి 'పిటిఐ'తో చెప్పారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) స్వయంగా 310 నుంచి 313 వరకు సీట్లు గెలవవచ్చునని, కాంగ్రెస్ సీట్లు 57, 59 మధ్య ఉండవచ్చునని బుకీలు సూచించారు. బుకీలు ఢిల్లీలోని ఏడు లోక్‌సభ సీట్లలో ఇండియా కూటమికి ఒక సీటు ఇచ్చినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

### కవితకు వ్యతిరేకంగా...
# ఈడి ఆరోపణలు

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణంలో రూ. 1,100 కోట్లకు పైగా లాండరింగ్ జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇక్కడి కోర్టు ముందు వాదించింది. బిఆర్ఎస్ నాయకురాలు కె. కవితపై దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌లో ఈ ఆరోపణ చేసింది. ఈడి ప్రకారం రూ. 1,100 కోట్లలో, కవిత 292.8 కోట్ల రూపాయల మేరకు ప్రోసీడ్స్ ఆఫ్ క్రైమ్ చేసిందని పేర్కొంది. కవిత జ్యుడీషియల్ కస్టడీని జూలై 3 వరకు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా పొడిగించింది. ఇదివరకటి దాఖలు చేసిన ఈడి ఛార్జ్ షీట్‌కు సమానమైన అనుబంధ ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో ఈడి ఈ ఆరోపణలు చేసింది.



# మా ఫలితాలు ఎగ్జిట్ పోల్స్‌కు పూర్తి భిన్నంగా ఉంటాయి



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఎగ్జిట్ పోల్స్ సూచించినవాటి కన్నా పూర్తిగా భిన్నంగా ఉంటాయని తమ పార్టీ ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీ సోమవారం చెప్పారు. మంగళవారం ప్రకటించనున్న ఫలితాల నుంచి మీ ఆశలు ఏమిటని 'పిటిఐ' ప్రశ్నించగా 'మనం వేచి చూడవలసి ఉంటుంది' అని సోనియా గాంధీ సమాధానం ఇచ్చారు. 'ఎగ్జిట్ పోల్స్ సూచిస్తున్న వాటికి పూర్తి భిన్నంగా మా ఫలితాలు ఉంటాయని మేము ఎంతో ఆశతో ఉన్నాం' అని ఆమె చెప్పారు. న్యూఢిల్లీలోని డిఎంకె కార్యాలయంలో ఒక కార్యక్రమానికి హాజరైన అనంతరం సోనియా గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. డిఎంకె దిగ్గజం ఎం కరుణానిధి 100వ జయంతి సందర్భంగా ఆయనకు సోనియా నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడవ సారి అధికారాన్ని నిలబెట్టుకుంటారని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించవచ్చునని చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ సూచించాయి. కొన్ని ఎగ్జిట్ పోల్స్ ఎన్‌డిఎకు 400 పైగా సీట్లు వస్తాయని జోస్యం చెప్పగా, అత్యధిక సంఖ్యాక ఎగ్జిట్ పోల్స్ ఎన్‌డిఎ 350 సీట్లు గెలుచుకుంటుందని సూచించాయి. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ స్థాయి 272 కన్నా అది బాగా ఎక్కువ. కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి పార్టీలు ఎగ్జిట్ పోల్స్‌ను తోసిపుచ్చాయి. ఈ సర్వేలు 'ఊహాత్మక' కథనాలు అనిఅవి పేర్కొన్నాయి. ప్రతిపక్ష కూటమి తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అవి స్పష్టం చేశాయి. 'ఇది ఎగ్జిట్ పోల్ కాదు, కానీ దీని పేరు 'మోడీ మీడియా పోల్'. ఇది మోడీజీ పోల్, ఇది ఆయన ఊహాజనిత పోల్' అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆదివారం వ్యాఖ్యానించారు.

### లోక్‌సభ ఎన్నికల్లో...
# భారత్ ప్రపంచ రికార్డు


న్యూఢిల్లీ : ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది వోటర్లతో భారత్ ప్రపంచ రికార్డు సృష్టించిందని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ సోమవారం వెల్లడించారు. వారిలో 31.2 మంది మహిళా వోటర్లు అని ఆయన తెలిపారు. రాజీవ్ కుమార్ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియలో 68 వేల పర్యవేక్షణ బృందాలు, ఒకటిన్నర కోట్ల మంది పోలింగ్, భద్రత సిబ్బంది పాల్గొన్నట్లు తెలియజేశారు. 'ఈ సంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లో 31.2 కోట్ల మంది మహిళలతో సహా 64.2 కోట్ల మంది వోటర్లు పాల్గొనడంతో భారత్ ప్రపంచ రికార్డు సృష్టించింది' అని సిఇసి తెలిపారు. ఎన్నికల కమిషనర్లను 'లాపతా జెంటిల్‌మెన్'గా పేర్కొన్న సామాజిక మాధ్యమ మీమ్స్‌ను రాజీవ్ కుమార్ ప్రస్తావిస్తూ, 'మేము ఎల్లప్పుడూ ఇక్కడే ఉన్నాం. ఎన్నడూ అదృశ్యం కాలేదు' అని స్పష్టం చేశారు. "లాపతా జెంటిల్‌మెన్' తిరిగి వచ్చారు అని ఇప్పుడు మీమ్స్ అనవచ్చు' అని ఆయన వ్యాఖ్యానించారు. 2024 లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం సుమారు నాలుగు లక్షల వాహనాలు, 135 ప్రత్యేక రైళ్లు, 1692 వైమానిక సార్టీలను ఉపయోగించినట్లు సిఇసి చెప్పారు.






# హేమ అరెస్టు

బెంగళూరు: కర్నాటకలోని బెంగళూరు రేవ్ పార్టీ కేసులో నటి హేమను పోలీసులు అరెస్టు చేశారు. విచారణ తరువాత నటి హేమను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. వైద్య పరీక్షల నిమిత్తం హేమను ఆస్పత్రికి తరలించారు. మే 20న బెంగుళూరు రేవ్ పార్టీలో ప్రముఖ తెలుగు నటి హేమతోపాటు పలువురు నటులు పాల్గొన్న విషయం విధితమే. నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ తీసుకున్నట్టుగా తేలినట్టు పోలీసులు వెల్లడించారు. మే 27న హాజరు కావాలని పోలీసులు హేమకు నోటీసులు జారీ చేసింది. తన అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఒక వారం గడువు కావాలని ఆమె కోరారు. జూన్ 1న విచారణకు హాజరు కావాల్సిందిగా సిసిబి పోలీసులు మరో నోటీసును హేమకు పంపించారు. డ్రగ్స్ తీసుకున్నట్టు తేలడంతో ఆమెను అరెస్టు చేసినట్టు సమాచారం. హేమతో పాటు దాదాపుగా 150 మంది రక్త నమూనాలను నార్కోటిక్ టీమ్ సేకరించి పరీక్షించింది.



### నేడు లోక్‌సభ ఎన్నికల ఫలితాలు..
# వాటిపై నిషేధం

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో హైదరాబాద్ పోలీసు కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జంట నగరాల పరిధిలో కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. ఇక ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత ఎవరూ కూడా బహిరంగ ప్రదేశాల్లో, ప్రధాన రహదారులపై బాణాసంచా కాల్చొద్దని ఆంక్షలు విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిబంధన జూన్ 4వ తేదీన ఉదయం 6 గంటల నుంచి జూన్ 5 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి నేపథ్యంలో హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు మంగళవారం మూతపడనున్నాయి. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జూన్ 4న ఉదయం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. నగరంలో ఐదుగురికి మించి గుమిగూడకుండా ఆంక్షలు అమలుచేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ మరియు ఫలితాల ప్రకటన దృష్ట్యా, కౌంటింగ్ కేంద్రాలకు సమీపంలోని 200 మీటర్ల పరిధిలో CrPC సెక్షన్ 144 అమలు చేయబడింది. ఈ మేరకు సిటీ పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాస రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు, ఇది జూన్ 4 ఉదయం 6 గంటల నుండి జూన్ 5 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుంది. సెక్షన్ 144 (అత్యవసరమైన ఉపద్రవం లేదా ప్రమాదానికి గురైనప్పుడు అత్యవసర సందర్భాలలో ఆదేశాలు జారీ చేసే అధికారం) అసెంబ్లీని నిషేధిస్తుంది. కౌంటింగ్ కేంద్రాల సమీపంలో పేర్కొన్న వ్యాసార్థంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు.

### అమిత్ షాపై ఆరోపణలు నిరూపించేందుకు వారం సమయం కోరిన జైరాం రమేష్...
# నిరాకరించిన ఈసీ

న్యూఢిల్లీ: కేంద్ర హెూంమంత్రి అమిత్ షాపై చేసిన ఆరోపణలు నిరూపించేందుకు వారం సమయం కావాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కోరారు. అయితే ఆయన అభ్యర్థనను ఈసీ నిరాకరించింది. సోమవారం సాయంత్రం ఏడు గంటలలోగా ఆయన స్పందన తెలియజేయాలని పేర్కొంది. లేని పక్షంతో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కాగా, శనివారం చివరి ఏడో దశ పోలింగ్ ముగిసిన తర్వాత జైరాం రమేష్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. జిల్లా కలెక్టర్లకు అమిత్ షా నేరుగా ఫోన్ చేసి భయపెడుతున్నారని ఆరోపించారు. 'ఇప్పటి వరకు ఆయన 150 మందితో మాట్లాడారు. ఇది కఠోరమైన, నిర్భయమైన బెదిరింపు. బీజేపీ ఎంత నిరాశకు గురైందో ఇది తెలియజేస్తోంది. అధికారులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు. రాజ్యాంగాన్ని సమర్థించాలి. వారు నిఘాలో ఉన్నారు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. మరోవైపు అమిత్ షాపై జైరాం రమేష్ చేసిన ఆరోపణలపై ఈసీ స్పందించింది. ఏ జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు తమకు అందలేదని పేర్కొంది. కౌంటింగ్‌పై ప్రభావం చూపే ఈ ఆరోపణలపై సోమవారం సాయంత్రం ఏడు గంటలలోగా ఆధారాలు సమర్పించాలని జైరాం రమేష్‌కు ఆదివారం లేఖ రాసింది. ఆయన వారం రోజులు సమయం కోరగా ఈసీ నిరాకరించింది. 'నిర్ణీత సమయానికి ప్రతిస్పందన తెలియజేయలేకపోతే ఈ విషయంలో మీరు చెప్పేది ఏమీ లేదని భావిస్తాం. ఎన్నికల కమిషన్ తగిన చర్య తీసుకుంటుంది' అని ఆయనకు బదులిచ్చింది.



### తెలంగాణ సెక్రటేరియట్‌లో...
# వాస్తు మార్పులు

హైదరాబాద్: తెలంగాణ సచివాలయంలో మరోసారి వాస్తు మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సెక్రటేరియట్ ప్రధాన ద్వారం నుంచి సీఎం కాన్వాయి సెక్రటేరియట్‌లోకి వచ్చేది. కానీ ఇకపై వెస్ట్ గేట్ నుంచి లోపలికి వచ్చి నార్త్ ఈస్ట్ గేట్ నుంచి బయటకు వెళ్లిపోనున్నట్లు సమాచారం. ఇక సౌత్ ఈస్ట్ ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల రాకపోకలు జరగనున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వాస్తు మార్పులు చేయించారు. గతంలో ఆరో అంతస్తులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయాన్ని తొమ్మిదో అంతస్తులోకి మార్చాలని నిర్ణయించారు. ప్రస్తుతం తొమ్మిదో అంతస్తులో సీఎంవో ఏర్పాటు కోసం పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు సెక్రటేరియట్ లోపల మరికొన్ని మార్పులు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది.

### తాజ్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు..
# మూడు కోచ్‌లు దగ్ధం

న్యూఢిల్లీ: తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో మూడు కోచ్‌లు దగ్ధమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. సోమవారం సాయంత్రం 4.20 గంటల సమయంలో తుగ్లకాబాద్, ఓఖ్లా మధ్య నడిచే తాజ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంటలు రాజుకున్నాయి. మూడు బోగీలకు మంటలు వ్యాపించాయి. దీంతో ఆగ్నేయ ఢిల్లీలోని సరితా విహార్ ప్రాంతంలో ఆ రైలును నిలిపివేశారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే ఎనిమిది ఫైర్ ఇంజిన్లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చెలరేగిన మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేశారు. ఈ అగ్ని ప్రమాదంలో డి3, డి4 కోచ్‌లు పూర్తిగా కాలిపోయినట్లు ఢిల్లీ ఫైర్ అధికారి తెలిపారు. డి2 కోచ్ పాక్షికంగా దగ్ధమైందని చెప్పారు. మరోవైపు మంటలు చెలరేగిన బోగిల్లోని ప్రయాణికులు త్వరగా ఇతర కోచ్‌లకు వెళ్లారని పోలీసులు తెలిపారు. రైలు ఆగడంతో ప్రయాణికులంతా కిందకు దిగినట్లు చెప్పారు. దీంతో ఈ అగ్నిప్రమాదంలో ఎవరికీ ఏమీ జరుగలేదని అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## సంపాదకీయం

### పాండిత్యానికి ప్రతి రూపం

# రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్ధాలతో "బలి పుష్ట విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్ధి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్ఞల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాధ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్ఞల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.

# వేగంగా కదులుతున్న నైరుతి...

**హైదరాబాద్:** దేశంలోకి నైరుతి రుతుపవనాలు) ముందే ప్రవేశించడంతోపాటు చాలా వేగంగా దేశం నలువైపులా విస్తరిస్తున్నాయి. వీటి ప్రభావం అప్పుడే తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవడంతోపాటు....వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత నెల 30న కేరళను తాకిన రుతుపవనాలు...కర్ణాటక( మీదుగా రాయలసీమలోకి ప్రవేశించాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది.

**ఏపీలోకి రుతుపవనాలు**

కేరళలోకి ముందగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు....కర్ణాటక మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. చాలా రోజుల తర్వాత జూన్ 1, 2 తేదీల్లోనే రుతుపనాలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభించడానికి రుతుపవనాలు రాక ఎంతో ఆవశ్యకం. రాయలసీమ జిల్లాల్లోకి ప్రవేశించిన రుతుపవనాలు క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాయలసీమలోకి రుతుపవనాల రాకతో తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆదివారం మొత్తం మబ్బులు పట్టి చిరుజల్లులు కురిశాయి. హైదారాబాద్‌లో అయితే భారీ వర్షమే కురిసింది.

**తెలంగాణ జిల్లాల్లో ఈదురుగాలులు**

నైరుతి రుతుపవనాల రాకను పురస్కరించుకుని తెలంగాణ జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అసిఫాబాద్ జిల్లా వాంకిడిలో ఈదురుగాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలో పిడుగుపడి చెట్లు నేలకూలాయి. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది.

**మూడు రోజులు వర్షాలు**

రాగల మూడురోజులపాటు తెలంగాణ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో నల్గొండ(, ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డితోపాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. యాద్రాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లిలో ఈదురుగాలులకు పశువుల కొట్టం రేకులు ఎగిరిపోయాయి. బీఎస్ తిమ్మాపురంలో ఫొటో స్టూడియో రేకులు పడిపోయి కంప్యూటర్లు, ప్రింటర్, ఫర్నీచర్ ధ్వంసమయ్యాయి. బాచుప్పలో కోళ్లఫాం కూలిపోయింది. మెదక్ జిల్లా వల్లంపట్లలో పిడుగు పాటుతో పాడిగేదె మృతిచెందింది. అలాగే అసిఫాబాద్ జిల్లాలోని గుండి పెద్దవాగులో వంతెన కొట్టుకుపోయింది. జన్నారంలో ఇంటి కప్పు లేచిపోగా...కిష్టంపేటలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. అలాగే పలుచోట్ల మేకలు పిడుగుపాటుకు చనిపోయాయి. హైదరాబాద్‌లోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ఆదివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించడంతోపాటు తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలకు, కర్ణాటక, ఏపీలోకి ప్రవేశించాయి. రతుపవనాల రాకతోనే తొలకరి జల్లులు కురిసి...రైతులు సాగుకు సిద్ధమవుతుంటారు. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు దకిణ భారతదేంలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు కారణమవుతాయి. వీటి రాకతో సకాలంలో వర్షాలు కురవడంతోపాటు....నదులు, రిజర్వాయర్లు నిండిపోతాయి. అందుకే రైతులు నైరుతి రుతుపవనాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుంటారు. సకాలంలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తుండటంతో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విత్తన దుకాణాల వద్ద రద్దీ భారీగా పెరిగింది.

# కొన్ని గంటల్లో... ఉత్కంఠకు తెర

### - 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్

### - 8.30 గంటల నుంచి ఈవీఎంల కౌంటింగ్

**విజయవాడ:** నరాలు తెగే ఉత్కంఠ.. జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఈవీఎం బాక్స్ లు తెరుచుకుంటాయి. అందులో నమోదైన ఓట్ల లెక్కింపు దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కానుందా లేదా అనేది తెలుస్తుంది. అదేవిధంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు ఎస్ చెప్పారనేది తేలిపోతుంది. అయితే, చాలామందికి ఎన్నికల కౌంటింగ్ గురించి అనుమానాలు ఉంటాయి? ఓట్లు ఎలా లెక్కిస్తారు? దాని పర్యవేక్షణ ఎలా జరుగుతుంది? అవకతవకలు లేకుండా ఓట్ల లెక్కింపు జరుగుతుందా? ఇలాంటి ప్రశ్నలు అందరికీ ఉంటాయి. కొంతమంది నేతలు ఈ మధ్య కాలంలో ఈవీఎంలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు ఈ అంశాలపై ప్రజల్ని గందరగోళ పరిచేలా సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన విషయాలను అర్థం చేసుకుందాం. లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ ? ఓట్ల లెక్కింపు బాధ్యత రిటర్నింగ్ అధికారి అంటే ఖీూె ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహా మేరకు ఎన్నికల సంఘం ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారిని నియమిస్తుంది. ఆయన ప్రభుత్వ అధికారి. సాధారణంగా, లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా మేజిస్ట్రేట్‌ను ఆర్ఓగా చేస్తారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ఆర్ఓ మాత్రమే ఓట్ల లెక్కింపు కోసం సరైన స్థలాన్ని ఎంచుకుంటారు. ఓట్ల లెక్కింపు తేదీని ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది.

**ఓట్ల లెక్కింపు ఎప్పుడు ప్రారంభమవుతుంది..**

ఎన్నికల సంఘం ప్రకారం, ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు సమయాన్ని కూడా మార్చుకోవచ్చు. ముందుగా, బ్యాలెట్ పేపర్ ? ఇఖఋ(ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ ) ద్వారా పోలైన ఓట్లను లెక్కిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు సాధారణంగా ఇఖఋ ద్వారా ఓటు వేస్తారు. సర్వీస్ ఓటర్లలో సైనికులు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, దేశం వెలుపల పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు ఉంటారు. ఈ ఓట్ల లెక్కింపు కోసం అరగంట పడుతుంది. ఉదయం 8.30 గంటల తర్వాత అన్ని టేబుళ్లపై ఏకకాలంలో ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ కేంద్రం వద్ద ఉన్న రిటర్నింగ్ అధికారి (ఖీూ) ప్రతి రౌండ్ కౌంటింగ్ తర్వాత ఫలితాలను ప్రకటిస్తారు. అది ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో కూడా అప్ డేట్ అవుతుంది. ఓట్ల లెక్కింపు మొదటి ట్రెండ్ ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 128 ? 129 ప్రకారం, ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం చాలా ముఖ్యం. ఓట్ల లెక్కింపునకు ముందు ఏ అధికారులు ఏ నియోజకవర్గాన్ని, ఎన్ని టేబుళ్లపై లెక్కిస్తారన్న సమాచారం వెల్లడించరు . అధికారులంతా ఉదయం 5 నుంచి 6 గంటలలోపు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలి. దీని తర్వాత, జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి, కౌంటింగ్ కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి ర్యాండమ్‌గా సూపర్‌వైజర్లు, ఉద్యోగులకు హాల్ నంబర్లు ? టేబుల్ నంబర్‌లను కేటాయిస్తారు. ఏదైనా ఒక కౌంటింగ్ హాలులో కౌంటింగ్ కోసం 14 టేబుళ్లు, రిటర్నింగ్ అధికారికి 1 టేబుల్ ఉంటాయి. ఏ హాలులోనైనా 15 టేబుళ్లకు మించి పెట్టాలనే నిబంధన లేదు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు టేబుళ్ల సంఖ్యను పెంచవచ్చు. ఉదాహరణకు, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2023 తర్వాత, ఇండోర్–2లో కౌంటింగ్ కోసం 21 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం ? అరుణాచల్ ప్రదేశ్ 4 రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. ఈ రాష్ట్రాల్లోని ఓట్ల లెక్కింపు రూమ్ ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా ఉండవచ్చు. ఎన్నికల రాజకీయాలపై పరిశోధన చేసే సంస్థ 'ఖఖీూ ఎఔఆఎం' ప్రకారం, ఒక నియోజకవర్గంలో లోక్‌సభ– అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగినప్పుడు, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కోసం ఒక కౌంటింగ్ హాల్‌లో 7 టేబుల్స్ ? లోక్‌సభ కౌంటింగ్ కోసం 7 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు.

**ఒక అభ్యర్థికి ఎంతమంది ఏజెంట్లు ఉండవచ్చు?**

ఓట్ల లెక్కింపు సమయంలో, అన్ని టేబుల్‌ల వద్ద ప్రతి అభ్యర్థి తరపున ఒక ఏజెంట్ ఉంటారు. రిటర్నింగ్ అధికారి దగ్గర ఒక ఏజెంట్ కూర్చుంటాడు. ఈ విధంగా, ఒక హాలులో ఏ అభ్యర్థి తరపున అయినా సరే 15 మంది కంటే ఎక్కువ ఏజెంట్లు ఉండకూడదు. ప్రత్యేక పరిస్థితుల్లో టేబుళ్ల సంఖ్యను పెంచితే ఏజెంట్ల సంఖ్య పెరగవచ్చు.

**ఒక్కో అసెంబ్లీ స్థానానికి ఎన్ని చోట్ల లెక్కింపు ఉంటుంది..**

ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకే కౌంటింగ్ కేంద్రం మాత్రమే ఉంటుంది. అంటే, అసెంబ్లీ స్థానానికి సంబంధించిన ఓట్లు ఒకే దగ్గర లెక్కిస్తారు. అయితే, ఒక పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు ఒకటి కంటే ఎక్కువ చోట్ల చేయవచ్చు. లోక్‌సభ స్థాన పరిధిలో చాలా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటాయి? ఇలాంటి పరిస్థితుల్లో కౌంటింగ్ హాలులో రద్దీని తగ్గించేందుకు రిటర్నింగ్ అధికారితో పాటు మరో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సహాయంగా ఉంటారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకుని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అసెంబ్లీ స్థాయిలో కౌంటింగ్ హాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఓట్లను లెక్కించవచ్చు. అభ్యర్థి స్వయంగా తన ఏజెంట్‌ను ఎంచుకుని, స్థానిక ఎన్నికల అధికారి నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణ చట్టం 1961 ముసాయిదా 18లో ఈ నియమం ఉంది. కౌంటింగ్ తేదీకి మూడు రోజుల ముందు పేర్లు, ఫొటోలతో పాటు కౌంటింగ్ ఏజెంట్ల లిస్ట్ విడుదల చేస్తారు.

**కౌంటింగ్ సజావుగా జరగాలంటే..**

కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటారు.

కౌంటింగ్ సమయంలో, రిటర్నింగ్ అధికారి ఏ ఏజెంట్‌నైనా పరీక్షించవచ్చు

ప్రతి అభ్యర్థి ఏజెంట్‌కు ఒక రకమైన బ్యాడ్జ్‌ను ఇస్తారు, వాటిని చూస్తే వారు ఏ అభ్యర్థి ఏజెంట్ అని అర్థం చేసుకోవచ్చు.

ఏజెంట్ హాల్లోకి వచ్చిన తరువాత కౌంటింగ్ పూర్తయ్యే వరకు బయటకు వెళ్లడానికి వీలు లేదు.

రిటర్నింగ్ అధికారి సూచనలను పాటించని పక్షంలో ఏ వ్యక్తినైనా హాల్ నుండి బయటకు పంపవచ్చు.

సభాస్థలికి సమీపంలో తాగునీరు, టాయిలెట్స్, ఆహారం తదితర ఏర్పాట్లు ఉంటాయి.

ఓట్ల లెక్కింపులో నిమగ్నమైన ఉద్యోగులు, భద్రతా సిబ్బంది మినహా ఎవరూ హాలులోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి ఉండదు.

ప్రతి రౌండ్ కౌంటింగ్ తర్వాత, హాల్‌లో ఉన్న అబ్జర్వింగ్ ఆఫీసర్ రాండంగా ఏదైనా రెండు టేబుల్‌లను ఎంచుకుని, రెండు టేబుల్‌ల ఓట్లను పోల్చి చూస్తారు.

ఫలితం సరిగ్గా సరిపోలినప్పుడు మాత్రమే అది పూర్తయినట్టు ప్రకటిస్తారు. ఆ ఫలితాన్ని వెబ్‌సైట్‌లో అప్ డేట్ చేస్తారు. కౌంటింగ్ ప్రాంతంలో ఏదైనా తప్పు జరిగితే.. మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజ ఖురేషీ ప్రకారం, ఈ 4 పరిస్థితులు కౌంటింగ్ ప్రాంతం చుట్టూ అంటే 50 మీటర్ల లోపల కనిపిస్తే, మీరు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు? ఎవరైనా కౌంటింగ్ ప్రాంతంలోకి ప్రవేశించడానికి లేదా ప్రవేశించడానికి ప్రయత్నిస్తే. కౌంటింగ్ ప్రాంతానికి సమీపంలో ఉన్న వారిలో ఎవరి కదలికలపైనైనా మీకు ఏదైనా సందేహం ఉంటే. మీరు ఎవరినైనా ఆయుధంతో చూసంతృప్తి చెందకపోయినా.. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అంటే ఇఓఎలో ఏదో లోపం ఉందని మీరు భావించినా..

**రిటర్నింగ్ అధికారి ఫిర్యాదుపై స్పందించకపోతే..**

కౌంటింగ్ రోజు, ఏదైనా అవకతవకలు జరిగినట్లయితే, అక్కడ ఉన్న రిటర్నింగ్ అధికారికి కంప్లైంట్ చేయవచ్చు. అతను ఫిర్యాదుపై చర్య తీసుకోకపోతే, జిల్లా ఎన్నికల అధికారికి ఫోన్, వ్రాతపూర్వక, ఫ్యాక్స్ లేదా ఇమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇది కాకుండా నేరుగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుల కోసం ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశారు.

**కంప్లైంట్ ఎన్ని రోజుల తరువాతైనా చేయవచ్చా..**

కౌంటింగ్ కు సంబంధించిన కంప్లైంట్స్ వెంటనే చేయాలి. మీరు ఏదైనా సమస్యను అనుమానించిన వెంటనే, అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. ఆలస్యం చేస్తే ప్రయోజనం లేదు. ఇందుకు ఎన్నికల సంఘం 24 గంటల సమయాన్ని మాత్రమే ఇస్తుంది. అంటే జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి మరుసటి రోజు అంటే జూన్ 5వ తేదీ ఉదయం 8 గంటల వరకు మాత్రమే ఫిర్యాదులు చేయవచ్చు. ఫలితాలు వెలువడిన తర్వాత.. ఫలితాలతో మీరు సంతోషంగా లేకుంటే, ఫలితం కోర్టులో మాత్రమే సవాలు చేసే అవకాశం ఉంటుంది. వేరే రాష్ట్రంలో ఉంటూ.. సొంత రాష్ట్రంలోని కౌంటింగ్ పై కంప్లైంట్ చేయవచ్చా?అవును, చేయవచ్చు. మీకు ఫోన్‌లో సమాచారం అందించిన వ్యక్తి ముందుగా అక్కడికక్కడే ఫిర్యాదు చేయాలి. అయితే, మీరు దేశంలో లేదా ప్రపంచంలోని ఏ ప్రాంతం నుండి అయినా దీని గురించి ఫిర్యాదు చేయవచ్చు. దీని కోసం మీ పౌరసత్వం భారతదేశానికి చెందినదిగా ఉండాలి.

# స్టాక్స్... ఫుల్ జోష్

**ముంబై:** ఎగ్జిట్ పోల్స్ అంచనా స్టాక్ మార్కెట్లలో ఫుల్ జోష్ నింపింది. ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందన్న అంచనాలతో అంతా ఊహించిన విధంగానే దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. ఃూఇ సెన్సెక్స్ 2,621.98 పాయింట్లతో (3.55 శాతం వృద్ధి) 76,583 స్థాయి వద్ద ప్రారంభమైంది. ఔూఇ నిఫ్టీ కూడా 807.20 పాయింట్లు (3.58 శాతం) అద్భుత లాభంతో 23,337.90 వద్ద ప్రారంభమైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83 వద్ద ప్రారంభమైంది. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకింగ్ షేర్లు భారీ లాభాల్లో ఉన్నాయి. పవర్ గ్రిడ్స్, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, ఎంఅండ్ఎం, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ కంపెనీల షేర్లు భారీ లాభాల్లో ఉన్నాయి. ప్రస్తుతం పవర్ గ్రిడ్ 6.3 శాతం, ఎన్‌టీపీసీ 4.9 శాతం, ఎంఅండ్ఎం 4.8 శాతం మేర లాభాల్లో ఉన్నాయి. అయితే, ఎన్నికల ఫలితాలు మంగళవారం విడుదల కానున్న క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని స్టాక్ మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఆటోమోటివ్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్స్యూమర్ డిస్క్రీషియనరీ షేర్లు మరింత ఆకర్షణీయంగా ఉన్నాయి. అటు బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, కెమికల్స్ రంగాల షేర్లలోనూ పెట్టుబడులకు వీలుంది. మదుపర్లు తమ ఆర్థిక లక్ష్యాలు, అందుబాటులో ఉన్న నగదు నిల్వలు, మార్కెట్ అంచనాలు బేరీజు వేసుకుని ఇన్వెస్ట్ చేయాలని నిపుణులు పేర్కొంటున్నారు

---

# హైదరాబాద్ లో విషాదం

### - గోడ కూలి చిన్నారుల మృతి

**హైదరబాద్:** చిన్న పాటి వర్షానికే పెనుప్రమాదం జరిగింది. ముక్కుపచ్చలారని చిన్నారులు నిద్రలోనే కన్ను మూశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ దుర్ఘటన కన్నీళ్లు పెట్టిస్తోంది. హైదరాబాద్‌లోని రాజేందర్ నగర్‌లో బాబుల్ రెడ్డి కాలనీలో ఈ విషాదం చోటు చేసుకుంది. రాత్రి కురిసిన వర్షానికి ఇంటి ప్రహరీ గోడ కూలింది. అక్కడే నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులు చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రహరీగోడ కూలి ఇంట్లో పడటంతో ఎనిమిదేళ్ల నూర్‌జన్, మూడేళ్ల ఆసిఫ్ పర్వీన్ స్పాట్‌లోనే చనిపోయారు. గాయపడ్డ ఇద్దర్ని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. గోడ కూలిన వెంటనే సహాయక చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే గోడ శిథిలాల కింద చిన్నారులిద్దరు నలిగిపోయి ప్రాణాలు వదిలేశారు. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపిందిం. నిన్నటి వర్షాలకు వికారాబాద్‌లో కూడా పెద్ద ప్రమాదం తప్పింది. బంట్వారం మండలంలోని నాగవరం వద్ద ఈ ప్రమాదం జరిగింది. వర్షాలకు ఓ వాగు ఉప్పొంగింది. అదే టైంలో అటు నుంచి వస్తున్న కారు అందులో ఇరుక్కుపోయింది. కారు టాప్ మాత్రమే కనిపించే పరిస్థితి ఉంది. దీంతో అందులో ఉన్న వాళ్లు అతి కష్టం మీద ఒడ్డుకు చేరుకున్నారు.

=================================

# రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలి

### – రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి

**బద్వేలు:** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, ఆయన పరిపాలనలో రాష్ట్రం సర్వతముఖాభివృద్ధి చెందాలని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ప్రార్థనలు చేశారు. సోమవారంపాత రాయచోటి శ్రీ హజరత్ జమాలుల్లా బాషా సాహెబ్ దర్గాలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాయచోటి, రాష్ట్ర ప్రజానీకం సర్వతోముఖాభివృద్ధి చెందాలని మండిపల్లి ఆకాంక్షించారు.,పాత రాయచోటిలో వెలసియున్న శ్రీ హజరత్ జమాలుల్లా బాషా సాహెబ్ దర్గాలో రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చదివింపులు నిర్వహించి దువా చేశారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాయచోటిలో, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసి, స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని హజరత్ జమాలుల్లా బాషా సాహెబ్ స్వామిని కోరుకున్నానని, అలాగే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆ భగవంతుని కృపతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించానని తెలిపారు. అలాగే తనకోసం వెంట నడిచిన ప్రతి కార్యకర్తకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు మాసాపేట, గిరి, మైనార్టీ సోదరులు ఖాదర్ బాషా, ఎజాస్, ములంటి జాఫర్, ఇర్షాద్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

=================================

# ఈ హైదరాబాద్ నగరానికి ఏమైంది..?

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో కొత్త రకం డ్రగ్స్ వచ్చేసింది. అంతేకాదు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపడుతున్నా, డ్రగ్స్ మాఫియా ఆగడాలు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. తాజాగా ఎక్సైజ్ పోలీసులు మరోసారి హైదరాబాద్ లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు చేశారు. కొత్త తరహా డ్రగ్స్ పై కన్నేసిన పెడ్లర్ల ఆటకట్ట చారు. అత్యంత ప్రమాదక రమైన కుష్, ఓజీ డ్రగ్స్‌ని పెడ్లర్ల నుంచిస్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారులు.. ముంబై నుంచి బెంగళూరు మీదుగా హైదరాబాద్ తరలించి విక్రయిస్తున్న గ్యాంగ్‌ని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ లోని లాలగూడలో 10 లక్షల రూపాయలు విలువచేసే కుష్, ఓజీ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. ఆఫ్రికా, అమెరికా దేశాల్లో ఎక్కువగా దొరికే కుష్ డ్రగ్ వల్ల లివర్, కిడ్నీ సమస్యలు తలెత్తుతాయని, ఈ డ్రగ్ వాడటం వల్ల ప్రాణాలు కూడా పోయిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. ఎక్సైజ్ అధికారులు ఈ కుష్, ఓజీ మందు ఆఫ్రికా, అమెరికాలో విరివిగా లభిస్తుందని.. ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. పెడ్లర్ల నుంచి డ్రగ్స్‌తో పట్టుకుని విచారిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మరోవైపు హైదారాబాద్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ఓ నైజీరి యన్‌ను, పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరుకి చెందిన ఒబాసి, నైజీరి యన్ నుంచి కొకైన్ తీసుకొచ్చి హైదరాబాద్‌లో పెడ్లర్ గా మారాడు. 2018లో కొకైన్ సరఫరా చేస్తుండగా గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. కస్టమర్లకు టెలిగ్రామ్ ద్వారా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాడు. ప్రస్తుతం రాంసి నుంచి 16 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. లక్ష్మీపతి అనే మరో డ్రగ్ పెడ్లర్‌ను అరెస్టు చేశామని అతని వద్ద నుంచి 43 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు.

గరుడ వార్త



## వాగులో కొట్టుకుపోయిన కారు

**వికారాబాద్:** వికారాబాద్ జిల్లా బంటారం మండలం నాగవరం లో వాన దంచి కొట్టింది. దాంతో అక్కడున్న వాగులో ఒక్కసారిగా వరద నీరు చేసింది. ప్రమాదవశాత్తు ఒక కారు వాగులో కొట్టుకుపోయింది. కారులో ఉన్న నలుగురు సురక్షితంగాబయటపడ్డారు. పోలీసులు . సంఘటన స్థలానికి చేరుకొని నలుగురితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

=====================

## అదుపు తప్పిన డీసీఎం? భారీగా ట్రాఫిక్ జాం

**మేడ్చల్:** మేడ్చల్ జాతీయ రహదారిపై డీసీఎం బీభత్సం సృష్టించింది. మేడ్చల్ పట్టణంలోని సత్యసాయి బంకు వద్ద డీసీఎం బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో మిషన్ భగీరథ పైపును డీసీఎం ఢీ కొట్టింది. దీంతో మిషన్ భగీరథ పైప్ పగిలి నీరు వృధాగా పోతుంది. మేడ్చల్ జాతీయ రహదారిపై రోడ్ వెడల్పు పనులు జరుగుతున్నాడంతో డీసీఎం ప్రమాదంతో కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉదయం పూట అవడంతో ఆఫీసులకు స్కూలు వెళ్లాల్సిన వారు భారీ ట్రాఫిక్ జామ్ తో వాహనాదారులు ఇబ్బందులకు గురయ్యారు. బిస్కెట్ కంపెనీ లోడుతో జీడిపల్లి నుండి నగరానికి వెళ్తూ డీసీఎం ప్రమాదానికి గురైంది. ఎవ్వరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ క్లియర్ చేసే పనులు నిమగ్నమయ్యారు.

==========================

## మామా, బావమరుదులపై కత్తితో దాడి

**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలిస్సు స్టేషనే పధిలో అబ్దుల్లా అనే వ్యక్తి రెచ్చిపోయాడు, ఎంఎం పహడి వద్ద మామ, బావమరిది పై మటన్ కట్ చేసే కత్తితో దాడి చేసాడు. విచక్షణారహితంగా కత్తి తో పొడిచిన ఈ ఘటనలో ఆ ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కత్తితో దాడి చేసిన అబ్దుల్లాను స్థానికులు చితకబాదారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

======================

## మావోయిస్టుల మందు పాతర పేలి వ్యక్తి మృతి

**ములుగు:** కట్టెల కోసం అడవికి వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు ఇల్లందుల రమేష్ ఇల్లందుల ఫకీర్ అనే ముగ్గురు వ్యక్తులు వెళ్లారు ఈ నేపథ్యంలో గుట్టపై మూల గండికి వద్దకు వెళ్లగానే మావోయిస్టులు అమర్చిన మందు పాత్ర పేలి ఇల్లందుల ఏసు మృతి చెందినట్లు సమాచారం మరో ఇరువురికి గాయాలు అయినట్లు తెలుస్తుంది..పూర్తి వివరాలు తెలియాలి.

=====================

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ట్రాఫిక్ ఆంక్షలు

### - అమలాపురం నుండి కాకినాడ వెళ్ళే వాహనాలకు దారి మళ్లింపు

**కోనసీమ:** ఎన్నికల కౌంటింగ్ సెంటర్ శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ నేషనల్ హైవే( 216) ఆనుకుని ఉండడంతో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కాకినాడ నుండి అమలాపురం వైపు వెళ్ళు మోటార్ సైకిళ్ళు, ఆటోలు మరియు కార్లు కొండాలమ్మ చింత బైపాస్ వయా ముక్తేశ్వరం మీదుగా అమలాపురం దారి మళ్లించారు. అమలాపురం నుండి కాకినాడ వెళ్లే వాహనాలు అనాతవరం, మాగం, కాపచింతలపూడి మీదుగా బైపాస్ కొండాలమ్మ చింత మీదుగా అనాతవరం, చెయ్యేరు వాహనదారులు మహిపాల చెరువు, పోతుకుర్రు, కాప కొండాలమ్మ చింత బైపాస్ మీదుగా కాకినాడ మళ్లించారు. కాకినాడ నుండి అమలాపురం.. అమలాపురం నుండి కాకినాడ వెళ్ళే భారీ వాహనములు రేపు ఉదయం నుండి సాయంత్రం కౌంటింగ్ అయ్యేవరకు నిలిపివేస్తారు. కాకినాడ నుండి వచ్చే భారీ వాహనాలు అన్నంపల్లి టోల్ గేట్ వద్ద, అమలాపురం నుండి కాకినాడ వెళ్లే భారీ వాహనములు భట్నవిల్లి జ జంక్షన్ వద్ద ఉదయం 04.30గంటల నుండి కౌంటింగ్ అయ్యేవరకు నిలిపివేస్తారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. అస్సాత్మక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో పోలీసలు పర్యవేక్షిస్తున్నారు.

=======================

## 64 కోట్ల మంది ఓట్లేశారు

**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా ఎన్నికల కౌటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు సీఈసీ రాజీవ్ కుమార్. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. ఏడు విడతలుగా పోలింగ్ విజయవంతంగా ముగిసిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో 64,2 కోట్ల మంది ఓటు వేశారని?ఇదొక రికార్డ్ అని సీఈసీ తెలిపారు. 31 కోట్ల మంది మహిళలు ఓటు వేశారని చెప్పారు. దీంతో పాటూ ఓటర్లకు రాజీవ్ కుమార్ స్టాండింగ్ అవేషన్ ఇచ్చారు. మన దేశంలో ఓటేసిన వారి సంఖ్య జీ7 దేశాల జనాభాకంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉందని రాజీవ్ కుమార్ కామెంట్ చేశారు.

=====================

## ఈసీ నిర్ణయంలో జోక్యం చేసుకోం

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. పోస్టల్ బ్యాలెట్ ఓటుపై సీలు లేకున్నా కౌంటింగ్‌కు అర్హత ఉంటుందని హైకోర్టు ఇచ్చిన తీర్పును వైసీపీ సుప్రీంలో సవాల్ చేసిన సంగతి తెలిసిందే.పోస్టల్ బ్యాలెట్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యానికి సుప్రీం నిరాకరించింది. పోస్టల్ బ్యాలెట్‌పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం ఉంటే చాలని, సీలు, హోదా అవసరం లేదని ఈసీ ఇచ్చిన ఉత్తర్వులను వైసీపీ సవాల్ చేసింది.

# సుజల సుఫల వీణ తెలంగాణ...!



తెలంగాణ ప్రాంతం శాతవాహన, కాకతీయ, చాళుక్య, ముఘల్, కుతుబ్ షాహీ, అసఫ్ జారీల రాజవంశాలు పాలించాయని చరిత్ర చెబుతున్నది. 250 బిసిఈ - 200 సిఈ కాలంలో శాతవాహనులు కృష్ణ గోదావరి నదుల మధ్య ఉన్న ఈ ప్రాంతాన్ని ఏలడం జరిగింది. 950 సిఈ - 1323 సిఈ వరకు కాకతీయ రాజుల ఏలుబడిలో ఈ ప్రాంతం ఉండేది. 1323లో అల్లావుద్దీన్ ఖిల్జీ సైన్యం కాకతీయుల ప్రధాన కేంద్రమైన వరంగల్ కోటపై దాడి చేసి, కాకతీయులను ఓడించి, 1687 వరకు ఢిల్లీ సుల్తాన్‌ల ఏలుబడి సాగింది. 1712లో ఖుమారుద్దీన్ ఖాన్ దక్కన్ వైస్‌రాయ్‌గా నియమింపబడి, 'నిజామ్-ఉల్-ముల్క్' టైటిల్‌తో ముబారిజ్ ఖాన్‌ను ఓడించి దక్కన్ సభను ఏలడం ప్రారంభించారు. 1724 - 1948 వరకు అసఫ్ జాహీ రాజవంశస్థుల ఏలుబడులో పాలన జరిగింది. 1769లో అసఫ్ జాహీ నిజామ్ వంశస్థులు హైదరాబాద్? కేంద్రంగా ఈ ప్రాంతాన్ని ఏలడం ప్రారంభించారు. 1799లో బ్రిటీష్ ప్రభుత్వంతో కలిసి పని చేయడంతో హైదరాబాద్? స్టేట్ విదేశాంగ, రక్షణ రంగాల్లో నిజామ్ అసఫ్ జాహీ-4 పట్టును కోల్పోయి, బ్రిటీష్ ఇండియాలో "ప్రిన్సలీ స్టేట్"గా మారింది. 1947లో భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చొరవ తీసుకొని చివరి నిజామ్ ఒస్మాన్ అలీ ఖాన్‌తో మాట్లాడి ఇండియన్ యూనియన్‌లో చేరమని కోరగా పలు మార్లు తిరస్కరించారు. 17 సెప్టెంబర్ 1948న ఇండియన్ ఆర్మీ దాడితో ఒస్మాన్ అలీ లొంగిపోయి, నిజామ్ పాలన అంతమై హైదరాబాద్? రాష్ట్రం భారత్‌లో భాగమై, ఆ రోజు నుంచి ప్రతి ఏటా 'తెలంగాణ విమోచన లేదా విముక్తి దినం'గా పాటించుట జరుగుతున్నది. 1953లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్ విభజన జరుగగా 01 నవంబర్ 1956న తెలుగు ప్రాంతాలు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలు కలిసిపోయి ఆంధ్రప్రదేశ్‌గా ఆవిర్భవించడం జరిగింది. నాటి నుంచి ప్రారంభమైన ఆంధ్ర పాలకుల వివక్షాయుత నిర్ణయాలతో తెలంగాణ ప్రాంత అభివృద్ధి మందగించడమే కాకుండా నిధులు, నియామకాలు, నీళ్లు ఆంధ్ర ప్రాంతానికి వరదలా పారడంతో తెలంగాణ నేలలన్నీ బీడు భూములుగా, పేదలు నిరుపేదలుగా రూపాంతరం చెందడం జరిగింది. ఈ నేపథ్యంతో గత ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం గళమెత్తిన, ఆంధ్ర పాలకులు అలక్ష్యం చేస్తూ అణిచి వేయడం జరుగుతూనే ఉండేది. మలి దశ ఉద్యమ వేడి తీవ్రత ఢిల్లీకి తాకడం, నాటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సమ్మతించడం వెంట వెంటనే జరిగిపోయాయి. నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 01 జూలై 2013న తీసుకున్న తీర్మానం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించి, ఫిబ్రవరి 2014లో పార్లమెంట్‌లో రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది. పలు దశాబ్దాల తెలంగాణ పౌర సమాజ పోరులో వందల, వేల ప్రాణాలు గాల్లో కలిశాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో 'ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం-2014' ద్వారా 02 జూన్ 2014న అధికారికంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ ప్రజలు నీళ్ళు, నిధులు, నియామకాల్లో వివక్షను వ్యతిరేకిస్తూ తీవ్ర పోరాట పటిమ చూపుతూ, ప్రజా సంఘాలు, తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమాల కారణంగా, నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అంగీకరించి 10 జిల్లాలతో కూడిన నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఏప్రిల్ 2014లో జరిగిన ఎన్నికల్లో 63 (119 సీట్లలో) సీట్లు గెలిచిన నాటి టిఆర్‌యస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు ప్రథమ ముఖ్యమంత్రిగా తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 2019లో కూడా తిరిగి ఎన్నికై తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిడిపించే ముమ్మర ప్రయత్నాలను గత పదేళ్లగా చేస్తున్నారు. రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టు, రాష్ట్ర పుష్పంగా తంగేడ పువ్వు, రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర పక్షిగా పాలపిట్టలను మన సంస్కృతిలో భాగంగా గుర్తించడం జరిగింది. "జయ జయహే తెలంగాణ"ను రాష్ట్ర గీతం, రాష్ట్ర నృత్యంగా "పేరిణి"ని నిర్ణయించడంలో కేసిఆర్ విఫలం కావడం కొంత విమర్శకు దారి తీసింది. తెలంగాణ అసెంబ్లీకి 30 నవంబర్ 2023న నిర్వహించిన ఎన్నికల్లో 65 సీట్లు కాంగ్రెస్‌కు (39.40 శాతం ఓట్లు), 39 సీట్లు బిఆర్ఎస్‌కు(37.35 శాతం ఓట్లు), 08 సీట్లు భాజపాకు(13.90 శాతం ఓట్లు), 07 సీట్లు ఎంఐఎంకు(2.22 శాతం ఓట్లు) దక్కడంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 ప్రధాన హామీలను 100 రోజుల్లో అమలు పరచడానికి బలహీనంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతిబంధకంగా ఉన్నట్లు తోస్తుంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ 500/-లకే గ్యాస్ అందించడం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు అవుతున్నది. రెండు లక్షల వరకు రైతు రుణాల మాఫీ, రైతులకు ఎకరానికి రూ 15,000/- నగదు సహాయం, భూమిలేని పేదలకు రూ 12,000/- అందించడం గృహ నిర్మాణానికి రూ 5 లక్షల ఆర్థిక సహాయం, వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల లాంటి పలు హామీలను వెంటనే అమలు పరచడానికి నిధుల కొరత అడ్డంకి కావచ్చు. పాలనకు తోడుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న అతి స్వాతంత్ర్యం కూడా రేవంత్ రెడ్డికి దినదిన గండంగా మారవచ్చని విశ్లేషిస్తున్నారు. మేడిగడ్డ డ్యామ్ నిర్మాణంలో వచ్చిన పదుళ్లు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నతాధికారుల నేతృత్వంలో 1200ల వ్యక్తుల ఫోన్ల వరకు విచ్చలవిడిగా జరిరిన టాపింగ్ వ్యవహారం, వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవినీతి జరిగిందనే ఆరోపణలతో కెసిఆర్‌ను ఆత్మరక్షణలో పడేలా చేశాయి. గత దశాబ్దకాలంలో కెసిఆర్ నేతృత్వంలో జరిగిన కుటుంబ పాలన, మంత్రులకు సహితం స్వతంత్రత కొరవడడం, ప్రగతి భవన్ ప్రాంగణం గడీలను తలపించడం, సిఎం ప్రజలకు/ప్రభుత్వాధికారులకు అందుబాటులో లేక పోవడం, ప్రభుత్వ ఖజానాను ఊడ్చి వేయడం, అతిగా సంక్షేమ పథకాలను ప్రాధాన్యం ఇవ్వడం లాంటి ఆరోపణలతో బిఆర్ఎస్ ఓటమిని చవిచూసిందని అర్థం అవుతున్నది. తెలంగాణ భూభాగం ఎత్తున ఉన్నందున సహజ నీటి ప్రవాహంతో జలాలు వ్యవసాయానికి అందుబాటులో ఉండేవి కావు. దీనిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వర ఎత్తిపోతల పథకం లాంటి కొన్ని తాగు - సాగు పథకాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కోటి ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు ఇంటింటికీ తాగు నీరు ఇవ్వడానికి భగీరథ ప్రయత్నాలు వడివడిగా జరిగాయి. ఆంధ్ర పాలకుల కాలంలో నెర్రెలు బారిన బీళ్లు నేడు జల ప్రవాహాలతో పచ్చటి తివాచీలు పరిచినట్లు, అత్యధిక ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తూ, 'రైస్ బౌల్ ఆఫ్ సౌత్ ఇండియా'గా రూపాంతరం చెందడం తెలంగాణ ప్రజలకు గర్వకారణంగా ఉన్నది. ఉత్తర దక్షిణ భారతానికి వారధిగా తెలంగాణలో విభిన్న సంస్కృతులు గల ప్రజలు సుఖశాంతులతో నిత్య నూతనంగా శోభిల్లుచున్నది. తెలుగు ప్రధాన భాషగా మాట్లాడే తెలంగాణలో హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు కూడా ఉన్నారు. తెలంగాణలో 40 శాతం పట్టణ జనాభా ఉండగా, 60 శాతం గ్రామీణ వ్యవసాయ ఆధారిత జీవనోపాధితో తెలంగాణ ప్రగతి పథంలో పరుగిడుతోంది. త్రిలింగ దేశం పుణాదిగా ఏర్పడిన తెలంగాణ ప్రాంతానికి మూడు శివ క్షేత్రాలు కాళేశ్వరరం, శ్రీశైలం, ద్రాక్షారామం హద్దులుగా ఉండేవి. దక్షిణ-మధ్య భారతదేశంలో ఉత్తరాన మహారాష్ట్ర, ఈశాన్యాన ఒడిసా, ఛత్తీస్‌ఘడ్లు, దక్షిణ - ఆగ్నేయాన ఆంధ్రప్రదేశ్, పడమర దిక్కున కర్నాటకలు పొరుగు రాష్ట్రాలుగా తెలంగాణ నూతన రాష్ట్రం హైదరాబాద్? కేంద్రంగా ఏర్పడింది. సముద్ర మట్టానికి ఎత్తైన దక్కన్ పీఠ భూమిగా విస్తరించిన తెలంగాణ రాష్ట్రం గుండా గోదావరి, కృష్ణ అనబడే ముఖ్య జీవ నదులు ప్రవహిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది అనే కన్న బిఆర్ఎస్‌పై ఎగిసిన ప్రజావ్యతిరేకత మాత్రమే రేవంత్‌ను సిఎంగా చేసిందనడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్? మహానగరం దేశంలోనే ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా 'దక్షిణ భారత కాపిటల్'గానే కాకుండా 20 ప్రపంచ మహానగరాల జాబితాలో 2వ స్థానంలో చోటు దక్కించుకొని పేరుగాంచింది. హైదరాబాద్, సికింద్రాబాద్? జంట నగరాలు విడిదీయరాని అనుబంధాన్ని పెనవేసుకొని శాంతి భద్రతలు కలిగిన భాగ్యనగరంగా వర్ధిల్లుతున్నది. 3.98 కోట్ల జనాభా కలిగిన తెలంగాణలో హిందువులు అధిక శాతం ఉండగా, ప్రధాన మైనారిటీ జాబితాల ముస్లిమ్, సిక్కులు, క్రిస్టియన్లు కూడా ఉన్నారు. ఐటి, ఫార్మారంగాలకు పుట్టినిల్లుగా, 'వ్యాక్సీన్ కాపిటల్ ఆఫ్ ఇండియా'గా, పారిశ్రామిక ప్రగతిలో అగ్రభాగాన తెలంగాణకే హైదరాబాదు గుండెకాయగా విస్తరిస్తున్నది. బతుకమ్మలో పేర్చిన సప్తవర్ణ పూలవలె తెలంగాణలో విభిన్న కులమతాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిపోయి శాంతియుత సహజీవనం చేయడం సంతోషదాయకం. పంట రుణాల మాఫీ, సాగు నీటి ప్రాజెక్టులు, నిరంతర విద్యుత్ సరఫరా, రైతు బంధు, భూ రికార్డుల ప్రక్షాళన, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, వృద్ధాప్య/వితంతు/కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ లాంటి ఆర్థిక చేయూతలను ఇచ్చే అనేక విలక్షణ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరికాన్ని జయించే మహాయజ్ఞంలో తెలంగాణ ముందున్నది. సంక్షేమ పథకాల అమలు మాత్రమే అభివృద్ధి కాదని, వీటితో ఒక రోజు ఆకలి తీరుతుందని గమనించాలి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధి దిశగా నడిస్తే ప్రజలు ప్రతి రోజు సుఖసంతోషాలతో జీవించగలుగుతారనే విషయాలను పాలకులు గుర్తుంచుకోవాలి. ఓటు బ్యాంకు రాజకీయాలకు ఏ పార్టీలు, ప్రభుత్వాలు మినహాయింపు కాదు. నేడు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల మధ్య సమతుల్యత రావలసి ఉంది. తాత్కాలిక ప్రయోజనాలకు ప్రజలను అలవాటు చేయకుండా, దీర్ఘ కాలిక ప్రయోజనాలకు ప్రభుత్వాలు పట్టం కట్టాలి. గత 10 సంవత్సరాలుగా సాధించిన ప్రగతిని మననం చేసుకుంటూ, అసలైన సుస్థిరాభివృద్ధి పథకాలకు పుణాదులు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని 'ఓనర్స్ ప్రైడ్ అండ్ నైబర్స్ ఎన్వీ'గా ఇతర రాష్ట్రాలకు ఈర్ష్యను కలిగించేలా, వడి వడిగా ముందడుగు వేయాలని కోరుకుందాం. నేడు చర్చలకు దారితీస్తున్న తెలంగాణ రాష్ట్ర గీతం పట్ల నిర్ణయానికి రావడం హర్షదాయకం. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంలో జరగాల్సిన మార్పుల విషయాల్లో తొందరపడకుండా మెజారిటీ ప్రజల అభిప్రాయాలకు పట్టం కట్టడం జరగాలి. జిల్లాలను కుదించడం, ఖజానాను పూర్తిగా సంక్షేమ పథకాల అమలుకు వినియోగించడం లాంటి విషయాల్లో రేవంత్ జట్టు కొంత సమయం తీసుకొని ఆచితూచి అడుగులు వేయాలని, సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధి కూడా సమాంతరంగా జరగాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

# సహస్రాబ్దుల అస్తిత్వం తెలంగాణకు సొంతం...!

పాత రాతి యుగం నుండి ఉనికిని కలిగి, పూర్వ రాతి యుగపు ఆవాసాలకు నిలయమై, షోడశ మహా జన పథాలలో, దక్షిణ ప్రాంత ఏకైక ఆశ్మక జన పథాన్ని అంతర్భాగంగా కలిగి, అఖండ భారతావనిలో, ప్రత్యేక స్థానం పొందింది తెలంగాణ ప్రాంతం. రామాయణ-మహాభారత కాలానికి చెందిన చారిత్రక ఆనవాళ్ళున్న ప్రదేశమిది. బుద్ధుని కాలాన బోధన్ ప్రాంత పాలకునిగా సుజాతుడు ఉన్నట్లు, బుద్ధుని సమకాలికుడైన బావరి, బాదన కుర్తిలో స్థిరపడినట్లు, మత్స్య పురాణ ఆధారంలో మంజీరా నది ప్రస్తావన, పైఠాన్ రాజధానిగా, ఉత్తర.... దక్షిణాలకు ప్రధాన మార్గాన్ని కలిగిన "ములక" రాజ్యం గోదావరి నది హద్దు వరకూ విస్తరించినట్లు, మగధ సామ్రాజ్యం బల పడ్డాక, ఆశ్మక సైతం, మగధలో, విలీనమైనట్లు చరిత్రకారులు నిరూపించారు. నందుల కాలానంతరం, మౌర్యుల హయాంలో పర్యటించిన, చైనా యాత్రికుడు మెగస్తనీసు పేర్కొన్న, 30 బలిష్ట దుర్గాలలో కదంబాపూర్, బోధన్, పిధుండ, ముషిక, ధూళికట్ట, పెద్దబొంకూర్, ఫణిగిరి, కొండాపూర్, శాతవాహన చక్రవర్తుల తొలి రాజధాని కోటిలింగాల, చోటుచేసుకోవడాన్ని బట్టి ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. శాతవాహనుల అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన రాజ్యం లేకపోగా, ఇక్ష్వాకుల పాలనలో తూర్పు ప్రాంతాలు విజయపురి రాజధానిగా, వాకాటుల ప్రారంభ కాలంలో ఉత్తర తెలంగాణ ఉండగా, ప్రవర సేనుడి కాలాన తెలంగాణ మొత్తం రాజన్యుల ఏలు బడికి రాగా, తరువాతి "విష్ణుకుండినుల జన్మభూమి తెలంగాణయే" అని ప్రఖ్యాత చారిత్రక పరిశోధకుడు బి. ఎన్. శాస్త్రి నిరూపించారు. బాదామి చాళుక్యుల పాలనలో తెలంగాణ మొత్తం ఉండగా, రాష్ట్రకూట, బాదామి చాళుక్య, చోళ, కాకతీయ, కుతుబ్ షాహీల ఏలు బడులలో, ఎన్నో ఒడిదుడుకులు అనుభవించి, తన ఉనికి చాటుకుంది ఈ నేల. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛా వాయువులను పీల్చ లేకపోయింది. 1948 సెప్టెంబర్ 17న పోలీసు చర్య ఫలితంగా, తెలంగాణ విమోచనోద్యమానికి ముగింపుగా భారతావనిలో అంతర్భాగమైంది. 1724 - 1948 మధ్యకాలంలో 224 ఏళ్ల పాటు, ఎనిమిది తెలంగాణ జిల్లాలు, ఐదు మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం, మూడు భాషలలో కొనసాగింది. 1948 సెప్టెంబర్ 13న పోలీసు చర్య నేపథ్య ఫలితంగా మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ లొంగిపోవడంతో, హైదరాబాద్ రాష్ట్రం భారత ప్రభుత్వ పాలనలో విలీనమైంది. వరంగల్ నుండి కొంత ప్రాంతం, గోదావరి జిల్లాల నుండి భద్రాచలం, దండకారణ్య ప్రాంతం వేరు చేస్తూ ఖమ్మం జిల్లాను రూపొందించారు. 1948 నుండి 1952 వరకు ప్రజాస్వామ్య ప్రభుత్వం లేని కారణాన, మిలిటరీ సివిల్ అధికారుల పాలనలో, ఇంగ్లీష్ భాష రాదన్న సాకుతో, మదరాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతం నుండి, ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి, అధిక సంఖ్యాకులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది. నిజాం పాలనలో ఉత్తరాది వారికి ఉద్యోగాలలో పెద్ద పీట వేసిన నేపథ్యంలో, స్థానికులకు ఉపాధి ఆకాశాలు దక్కాలని 1910 - 1918 మధ్యకాలంలో ప్రజలు ఉద్యమించడంతో, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1919లో ముల్కీ నిబంధనలు ప్రవేశ పెట్టారు. 1956లో ఆంధ్ర, హైదరాబాద్ ప్రాంతాలు విలీనమయ్యాక, వలసలు మరింత అధికమైనాయి. స్వార్థ రాజకీయాల ఫలితంగా, ముల్కీ నిబంధనలు అమలు కాని స్థితిలో, 1969లో మర్రి చెన్నారెడ్డి



నేతృత్వంలో, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతమైంది. 1969 జనవరి 5న తెలంగాణ ఉద్యోగులు.... ఖమ్మం జిల్లా పాల్వంచలోని థర్మల్ స్టేషన్లో పనిచేస్తున్న ఉద్యోగులలో అధికులు ఆంధ్రా వారు కావడంతో నిరసనలకు దిగారు. "తెలంగాణ రక్షణ సమితి" ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేశారు. ఉద్యమం లోనికి ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులు ప్రవేశించారు. జనవరి 13న ఉస్మానియాలో "తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి" రూపుదాల్చింది. మెడికల్ విద్యార్థి మల్లికార్జున్ ను నాయకునిగా ఎన్నుకున్నారు. జనవరి 20న తొలిసారి విద్యార్థులపై కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం "జస్టిస్ భార్గవ కమిటీ"ని వేసింది. జనవరి 22న తెలంగాణ రక్షణల అమలుకు జీవో జారీ అయింది. ఫిబ్రవరి 28 లోగా నాన్ ముల్కీ ఉద్యోగులను తిరిగి పంపుతామని, జీవో ను నిర్లక్ష్యం చేసే అధికారులపై, కొరడా ఝళిపిస్తామని, ప్రభుత్వం హెచ్చరించింది. జనవరి 24న సదాశివపేటలో జరిగిన కాల్పులలో 14 మంది మరణించారు. గాయపడి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందిన 17ఏళ్ల శంకర్ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైనాడు.

# జూన్ 4న సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు..!




మహారాష్ట్ర : ఎన్నికల ఫలితాల వేళ అంతా టీవీలకు అతుక్కుపోతారు..! అదే సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు చూస్తే... ఈ కొత్త ప్లాన్‌ను మహారాష్ట్ర అమలుచేస్తోంది. దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగింపు దశకు చేరింది. ఎన్నికల్లో భాగంగా ఆఖరి విడత పోలింగ్ శనివారం కొనసాగుతోంది. కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌తోపాటు బిహార్, హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపుపై అందరి దఅష్టి ఉంది. ఈ క్రమంలో జూన్ 1 న సాయంత్రం పలు న్యూస్ ఛానెళ్లు కూడా ఎగ్జిట్ పోల్స్ పేరుతో గణాంకాలను విడుదల చేయనున్నాయి. ఈ తతంగం ముగిసిన తర్వాత జూన్ 4న ఫలితాలు కోసం యావత్ దేశం టీవీలు, ఫోన్లకు అతుక్కుపోతుంది. అయితే మహారాష్ట్రలో జూన్ 4వ తేదీన సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు సందడి చేయనున్నాయి. ముంబైలో ఎస్ఎం 5 కళ్యాణ్, సియాన్,నాగ్‌పుర్‌లోని మూవీమ్యాక్స్ ఎటర్నిటీ, కంజూర్‌మార్గ్‌లోని మూవీమ్యాక్స్, థానేలోని ఎటర్నిటీ మాల్, వండర్ మాల్, పుణెలోని మూవీమ్యాక్స్, మీరా రోడ్ ప్రాంతంలోని మూవీమాక్స్ చైన్ ఆఫ్ థియేటర్లు జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలను ప్రదర్శిస్తాయి. ఇందుకోసం ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు కూడా జరిగిపోయాయి. ఉదయం 9 గంటల నుంచి ఆ థియేటర్‌లలోకి అనుమతిస్తారు. సుమారు 6గంటల పాటు థియేటర్‌లో ఎన్నికల ఫలితాలను ప్రదర్శిస్తారు. టికెట్ ధర రూ. 99 నుంచి రూ. 300 వరకు ఉంటుంది. బిగ్ స్క్రీన్‌పై ఎన్నికల ఫలితాలు చూడాలని ఆశించేవారి సంఖ్య కాస్త ఎక్కువగానే ఉంది. దీంతో చాలా థియేటర్‌లు హౌస్‌ఫుల్ అయిపోయాయి.

# సెక్స్ కుంభకోణంలో ట్రంప్ దోషి...



**న్యూయార్క్ :** అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హుష్ మనీ కేసులో దోషిగా తేలాడు. ఆయనపై మోపిన 34 నేరాభియోగాలు నిజమని విచారణల తేలడంతో మన్‌హటన్ కోర్టు ఆయనను దోషిగా ప్రకటించింది. ఓ పోర్న్ స్టార్ (శృంగార తార)కు ఆయన డబ్బులు ముట్టజెప్పినట్లు ఆధారాలున్నాయని కోర్టు పేర్కొంది. ఏ విధమైన శిక్ష విధించాలనేది జులై 11న కోర్టు నిర్ణయిస్తుంది. . సెక్స్ కుంభకోణంలో అమెరికా మాజీ అధ్యక్షుడొకరు ఇలా దోషిగా పట్టుబడడం ఆ దేశ చరిత్రలో ఇదే మొదటిసారి..పోర్న్ స్టార్‌కు డబ్బులు ఇచ్చేందుకు బిజినెస్ రికార్డులను తారుమారు చేశారని, మాజీ అటార్నీ మైఖేల్ కోహెన్ ద్వారా ట్రంప్ పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు హుష్‌మనీ చెల్లింపులు జరిపారని ఇలా 37 నేరాభియోగాలు ట్రంప్‌పై నమోదయ్యాయి. ఈ ఏడాది జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ తరపున ట్రంప్ పోటీ పడుతున్న సంగతి విదితమే. మన్‌హట్టన్ కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ తప్పుపట్టారు. జులై 11వ తేదీన తుది తీర్పు ఉంటుందని జడ్జి జువాన్ మెర్చన్ తెలిపారు. ఈ కేసులో ట్రంప్‌కు జైలు శిక్ష లేదా జరిమానా పడే అవకాశాలు ఉన్నాయి. జ్యూరీ తీసుకున్న నిర్ణయం అవమానకరమని, కానీ నిజమైన తీర్పు నవంబర్ 5వ తేదీన జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో తెలుస్తుందని ట్రంప్ అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం %ిా% ఏదైనా కేసులో దోషిగా తేలిన వ్యక్తి దేశాధ్యక్ష ఎన్నికల్లో పాల్గనేందుకు ఎలాంటి ఆటంకం లేదు. ఒకవేళ ట్రంప్‌కు శిక్ష పడితే, ఆ సమయంలో ఆయన ఓటు వేయవచ్చా? లేదా? అన్న అంశంపై స్పష్టత లేదు. ఫ్లోరిడా నివాసి అయిన ట్రంప్‌కు అక్కడే ఓటు ఉన్నది. ఒకవేళ ఎన్నికలు జరిగే లోపు ఆయన శిక్ష కాలం ముగిస్తే, అప్పుడు ట్రంప్‌కు ఓటు వేసే ఛాన్సు ఉంటుంది.

# ఇండిగో విమానానికి మళ్లీ బాంబు బెదిరింపు కాల్..!



**ముంబయి :** ఇటీవలకాలంలో బాంబు బెదిరింపు ఘటనలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఇండిగో విమానానికి శనివారం ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. చెన్నై నుంచి 172 మంది ప్రయాణికులతో ముంబయికి వెళుతున్న 6 ఈ 5314 ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో.. అధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో విమానాన్ని ముంబయిలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. విమానంలో నుంచి ప్రయాణికులను ఖాళీ చేయించారు. ప్రోటోకాల్ ప్రకారం విమానాన్ని ఐసోలేషన్ బే కు తరలించి తనిఖీ చేస్తున్నారు. " ప్రయాణికులందరిని సురక్షితంగా విమానం నుంచి ఖాళీ చేయించాం. ప్రస్తుతం విమానం తనిఖీలో ఉంది. అన్ని భద్రతా తనిఖీలు పూర్తయిన తర్వాత, విమానాన్ని టెర్మినల్ ప్రాంతంలో తిరిగి ఉంచుతాం " అని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా వారం రోజుల వ్యవధిలో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం రెండోసారి. మే 28న ఢిల్లీ నుంచి వారణాసికి వెళుతున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఈ విమానం ఉదయం 5 గంటలకు బయలుదేరాల్సి ఉండగా.. టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో బాత్రూమ్‌లో ఓ టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాసి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. వెంటనే ప్రయాణికులను అత్యవసర ద్వారం ద్వారా దించేసి.. ఎయిర్‌పోర్టు అధికారులను అప్రమత్తం చేశారు. రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్ సిబ్బంది.. విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. చివరికి అది నకిలీ బెదిరింపుగా గుర్తించారు.


# ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణకు యూఎస్ కొత్త ప్రతిపాదన....

ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తపరిస్థితులను తగ్గించడానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొత్త ప్రతిపాదనలు ప్రకటించారు. ఇందులో కాల్పుల విరమణ, హమాస్ చేతిలో ఉన్న బందీల విడుదల కూడా ఉన్నాయి.బైడెన్ ప్రతిపాదనలో మూడు దశలు ఉంటాయి. మొదటి దశ ఆరు వారాల పాటు కొనసాగుతుంది. దీనిలో భాగంగా గాజాలోని జనావాస ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాలు వెనక్కి వస్తాయి. అంతేగాక హమాస్ తమ వద్ద ఉన్న మహిళలు, వృద్ధ ఇజ్రాయెలీ బందీలను రిలీజ్ చేయాలి. అలాగే ఇజ్రాయెల్ సైతం తమ జైళ్లలో ఉన్న పాలస్తీనా బంధీలను కూడా విడుదల చేయాలి. పాలస్తీనా పౌరులు గాజా అంతటా వారి ఇళ్లు, పొరుగు ప్రాంతాలకు తిరిగి రావడానికి అనుమతిస్తారు.రెండో దశలో సైనికులతో సహా ఇజ్రాయెల్ బందీలందరినీ హమాస్ విడుదల చేయాలి. ఇజ్రాయెల్ దళాలు గాజాను పూర్తిగా ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఇది కూడా ఆరు వారాల పాటు కొనసాగుతుంది. ఇక మూడో దశలో భాగంగా చనిపోయిన బందీల మృతదేహాలు తిరిగి ఇవ్వాలి. అలాగే గాజా పునర్నిర్మాణానికి 3 నుంచి 5 సంవత్సరాల ప్రణాళిక ప్రారంభమవుతుంది. ఒప్పందం ప్రకారం హమాస్ మరోసారి నిబంధనలు పాటించడంలో విఫలమైతే ఇజ్రాయెల్ తమ సైనిక కార్యకలాపాలను తిరిగి ప్రారంభించొచ్చని బైడెన్ చెప్పారు. ఈ



ప్రతిపాదనల ఆమోదానికి యునైటెడ్ స్టేట్స్, ఈజిప్ట్ ఖతార్‌లు మధ్యవర్తిత్వం వహిస్తాయని తెలిపారు. అమెరికా ప్రతిపాదనలకు ఇజ్రాయెల్ హమాస్ లు అంగీకరించినట్లు పలు కథనాలు వెలువడుతున్నాయి. దాదాపు ఎనిమిది నెలల యుద్ధానికి ముగింపు పలకాలని కోరుతూ బైడెన్ ప్రకటించిన పూర్తి గాజా కాల్పుల విరమణ దిశగా ఇజ్రాయెల్ రోడ్‌మ్యాప్‌ను సానుకూలంగా పరిశీలిస్తున్నట్లు హమాస్ తెలిపింది. ఇజ్రాయెల్ కొత్త కాల్పుల విరమణ ప్రణాళికను అంగీకరించిందని బైడెన్ తెలిపారు. అయితే ఇజ్రాయెల్-హమాస్ లు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల బరిలో మాజీ స్పీకర్ అలీ లారిజనీ..!



ఇరాన్ అధ్యక్ష ఎన్నికల బరిలో మాజీ స్పీకర్ అలీ లారిజనీ నిలిచారు. ఇటీవలే, ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రయీసీ హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు.

ఆయన మరణం తర్వాత.. తాత్కాలిక అధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్బర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా.. జూన్ 28న అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగానే అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు అలీ లారిజనీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రయీసీకి గట్టిపోటీదారుడిగా ఈయనకు పేరుంది. మరోవైపు, తాత్కాలిక అధ్యక్షుడు మొహమ్మద్ మొఖ్బర్ ఎన్నికల రేసులో ముందు వరుసలో ఉన్నారు. ఈయనకు సుప్రీం లీడర్ ఖమేనీ మద్దతు కూడా ఉంది. మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అహ్మదీనెజాద్, సంస్కరణవాది మొహమ్మద్ ఖతామీ కూడా ఎన్నికల బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఇరాన్ అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థుల కోసం 12 మంది సభ్యుల గార్డియన్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి.

ఈ కౌన్సిల్ లో సుప్రీం లీడర్ ఖమేనీ, మతాధికారులు సభ్యులుగా ఉంటారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు మంగళవారంలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత పదిరోజుల్లోగా గార్డియన్ కౌన్సిల్ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తుంది. వారికి ఎన్నికలకు ముందు రెండు వారాలపాటు ప్రచారం చేసుకునేందుకు అనుమతి దొరుకుతుంది.

# చైనా, అమెరికా రక్షణ మంత్రుల భేటీ



సింగపూర్ : చైనా, అమెరికా రక్షణ మంత్రులు డాంగ్ జన్, లాయిడ్ ఆస్టిన్ శుక్రవారం సింగపూర్‌లోని షాంగ్రిలా హొటల్‌లో సమావేశమయ్యారు. 2022 తర్వాత మొదటిసారిగా ముఖాముఖి జరిగిన ఈ సమావేశం సానుకూలంగా, ఆచరణాత్మకంగా, నిర్మాణాత్మకమైన రీతితో సాగిందని చైనా జాతీయ రక్షణ శాఖ ప్రతినిధి వూ కియాన్ విలేకర్లకు తెలిపారు. నేతల ద్వైపాక్షిక సమావేశం అనంతరం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడారు. సైనిక చీఫ్‌ల మధ్య మరింత సమాచార మార్పిడికి చైనా సిద్ధంగా వుందని చెప్పారు. వ్యూహాత్మక స్థాయిలో జరిగిన ఈ సమావేశం ముందుగా అనుకున్న షెడ్యూల్ కన్నా కాస్త ఎక్కువగా దాదాపు 75 నిముషాల పాటు సాగింది. ఇరు ప్రభుత్వాలకు సంబంధించిన పలు అంశాలపై నేతలు ఇరువురు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

# సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

***సూర్యాపేట జిల్లా:*** *సూర్యాపేట జిల్లా ఉత్సవాల్లో పాల్గొన్న కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ,పార్టీ అధ్యక్షులు,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ .తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర సాధకులు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాను సారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 1 నుండి 3 వరకు వివిధ కార్యక్రమాలు చేయాలనీ పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు. అందులో భాగంగా ఈరోజు సూర్యాపేట పార్టీ కార్యాలయంలో ముగింపు ఉత్సవాల్లో కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గోని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ గారి పాలనలో అన్ని రంగాలలో దేశంలో లేని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలబడింది. 24 గంటల కరెంటు,రైతుభీమ,రైతుబందు,కళ్యాణలక్ష్మి వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన కెసిఆర్ గారికే దక్కుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 6నెలలు అయినా కుడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైనదని ధ్వజమెత్తారు. ఇకనైనా మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని లేని పక్షంలో హామీలు నెరవేర్చవరకు మరొక ఉద్యమం తప్పదు అని అన్నారు. ఇట్టి కార్యక్రమం అనంతరం సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ లో వివిధ ఇబ్బందులలో చికిత్స తీసుకుంటున్న పెషేంట్లకి పండ్లు,ఫలహారాలు ఇచ్చి అధైర్యపడవద్దు అని మనోధైర్యం ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గుజ్జ దీపిక, జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.*

# పలు ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల...

తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "%ఙ్త్రవ వీఱతీతీశీతీ శీట +వర్బతీవ%," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయవాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగేశ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు.


# 'టీ' అతిగా మరిగించి తాగుతున్నారా......



ఛాయ్ అన్నింటికి మెడిసిన్. చిరాగ్గా ఉన్నా.. కాస్తా పని ఒత్తిడి నుంచి రిలీఫ్ పొందాలన్నా ఓ ఛాయ్ తాగాల్సిందే. అయితే ఛాయ్ రెగ్యులర్‌గా తాగేవాళ్లకు కొన్ని సూచనలు చేస్తున్నారు ఆరోగ్య నిపుణులు.టీ ఎక్కువగా మరిగించకూడదని సూచిస్తున్నారు. ఇందుకు రీజన్స్ కూడా చెబుతున్నారు. టీని పాలతో కలిపి తాగడం వల్ల మన బాడీకి లభించే ఎనర్జీ.. చాలాసేపు మరగబెట్టినప్పుడు నశిస్తుందట. అలాగే ఛాయ్?లో టానిన్లు అనే సహజ రసాయనాలు ఉంటాయి. టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల వాటి సాంద్రత పెరిగి బాడీపై వ్యతిరేక ప్రభావం చూపుతాయంటున్నారు. దీని కారణంగా శరీరం ఐరన్?ను గ్రహించలేకపోతుందట. అంతేకాదు.. మరికొన్ని ఆరోగ్య సమస్యలు? కూడా వస్తాయట.టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల పెరిగిన టానిన్ల సాంద్రత జీర్ణ సమస్యలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా అధిక టానిన్లు తీసుకోవడం వల్ల వికారం, కడుపు నొప్పి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు రావొచ్చంటున్నారు. ఛాయ్?ని ఎక్కువసేపు మరిగించడం వల్ల ఏర్పడే కొన్ని రసాయనాలు క్యాన్సర్ కారకాలను ప్రోత్సహిస్తాయట. ఛాయ్?ని ఎక్కువసేపు మరిగించడం వల్ల ఏర్పడే కొన్ని రసాయనాలు క్యాన్సర్ కారకాలను ప్రోత్సహిస్తాయట. 2013లో Nutritional Research అనే జర్నల్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం.. టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల జీర్ణ సమస్యలు, ఐరన్ లోపానికి దారితీస్తుందని కనుగొన్నారు. ఈ రీసెర్చ్‌లో బీజింగ్‌లోని చైనా వైద్య విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ యువాన్ పాల్గొన్నారు. ఎక్కువసేపు టీ మరిగించడం వల్ల ఏర్పడే టానిన్లు శరీరంలో ఐరన్ సంగ్రాహాన్ని అడ్డుకుంటాయని, జీర్ణ సమస్యలు కలిగిస్తాయని ఆయన వెల్లడించారు. టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల పాలలోని కాల్షియం, విటమిన్లు, విటమిన్ బి, బి12, సి వంటివి నశిస్తాయంటున్నారు. టీలో కెఫీన్ ఉంటుంది. టీ ఎక్కువ సేపు మరిగించినప్పుడు కెఫీన్ చేదు రుచి పెరుగుతుంది. అలా అధిక కెఫీన్ తీసుకోవడం వల్ల ఆందోళన, నిద్రలేమి, గుండె దడ వంటి సమస్యలు రావొచ్చంటున్నారు. ఛాయ్‌లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ఎక్కువ సేపు మరిగించినప్పుడు ఇవి కూడా నాశనమవుతాయంటున్నారు నిపుణులు. మొత్తంగా పాలతో టీ తయారు చేసుకునేవారు ఎట్టిపరిస్థితుల్లోనూ 3 నుంచి 5 నిమిషాలకు మించకుండా మరిగించాలని నిపుణులు చెబుతున్నారు.


# పరగడుపునే మెంతి నీళ్లు తాగి చూడండి....

మెంతులను నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే శరీరంలోని అనేక రుగ్మతలకు చెక్ పెడుతుంది. దీనిని ఉదయాన్నే అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి.మెంతి నీరు ఆకలిని తగ్గిస్తుంది. జీవక్రియ రేటును పెంచడం, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్ డి ఎల్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.మెంతి నీరు రక్తంలో ఇన్సులిన్ నిరోధకతలో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. ఖాళీ కడుపుతో మెంతి గింజల నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, తగ్గిన కొలెస్ట్రాల్, బరువు తగ్గడానికి మద్దతు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దాని యాంటీఆక్సిడెంట్-రిచ్ కూర్పు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. వాపును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, మెంతి గింజలు జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం యొక్క కదలికను సులభతరం చేయడం ద్వారా జీర్ణక్రియలో సహాయపడతాయి. మెంతి నీరు తాగడం వల్ల సంపూర్ణత్వం అనుభూతిని అందించడమే కాకుండా, ఎక్కువ కేలరీలు తీసుకోవడం తగ్గించడం ద్వారా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే సామర్థ్యంతో, మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అవసరమైన విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లతో నిండిన మెంతి గింజలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం రక్షణను బలోపేతం చేస్తాయి. రుతుక్రమంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఋతు చక్రాన్ని



క్రమబద్ధీకరించడానికి, తిమ్మిరి, ఉబ్బరం వంటి లక్షణాల నుండి ఉపశమనం కలిగించే ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంటాయి. అలాగే మెంతులు నానబెట్టి, నూరి తలకు పట్టించుకుంటే జుట్టు ఆరోగ్యానికి మంచిది.

# కీళ్ల నొప్పులు ఎందుకు వస్తాయి....?



వయసు పెరిగే కొద్దీ కీళ్ల నొప్పులు కూడా పెరుగుతాయి. కానీ ఈ రోజుల్లో యువకులు కూడా కీళ్ల సమస్యలతో బాధపడుతున్నారు. వయసుకు ముందే ఎముకలు బలహీనపడతాయి.కీళ్లలోని కుషన్ కోతకు గురికావడం వల్ల నొప్పి తీవ్రమవుతుంది. ప్రాథమికంగా, కుషన్ కోత ఉమ్మడిలోని రెండు ఎముకల మధ్య ఘర్షణకు దారితీస్తుంది. దీనివల్ల నొప్పి తీవ్రమవుతుంది.కీళ్ల నొప్పులు పెరిగినప్పుడు పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. కానీ నొప్పి మందులను అక్షరాలా తీసుకోకూడదు. ఇది మూత్రపిండాలు, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. నొప్పి నివారణ మందులు తీసుకునే బదులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా కీళ్ల నొప్పులను తగ్గించుకోండి.ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి సముద్రపు చేపలలో కనిపిస్తాయి. ఈ పోషకాలు ఎముకల వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా విటమిన్ డి శరీరం కాల్షియంను గ్రహించి బలమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడుతుంది. బచ్చలికూర వంటి ఆకుకూరలు, విటమిన్ ఇ, విటమిన్ సి కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గించడంతో పాటు, కూరగాయలు ఉమ్మడి వశ్యతను నిర్వహిస్తాయి.రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో బాధపడేవారు తమ ఆహారంలో గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలి. బాదం, వాల్‌నట్‌లు మరియు పిస్తాపప్పులు వంటి నట్స్‌లో ఫైబర్, విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో అల్లం, వెల్లుల్లిని ఉంచడం ద్వారా మీరు నొప్పుల నుండి ఉపశమనం పొందుతారు. ఈ రెండు మూలికా పదార్థాలు రోగనిరోధక శక్తిని పెంచే గుణాలను కలిగి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, శారీరక నొప్పిని తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయి. అన్ని రకాల పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే, బెర్రీలు కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వాపును తగ్గిస్తాయి.

# కరివేపాకును ఇలా తింటే చాలు..!



కరివేపాకును దక్షిణ భారత వంటకాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. వంట రుచిని పెంచడమే కాకుండా, కరివేపాకులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అనేక ఆరోగ్య సమస్యలకు వ్యతిరేకంగా కరివేపాకు బాగా పనిచేస్తుంది.ఇది కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో సహాయపడుతుంది. అలాగే, ఇది జుట్టు సమస్యలను నయం చేస్తుంది. కరివేపాకు వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. కొలెస్ట్రాల్ నియంత్రణ: రోజూ కరివేపాకు ఆకులను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పూర్తిగా తగ్గి రక్తనాళాల్లోని కొవ్వు కరిగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. కరివేపాకు రసం తీసి తాగవచ్చు. నేటి ఆధునిక ప్రపంచంలో చాలా మందిలో కొలెస్ట్రాల్ సమస్య పెరిగిపోయింది. మార్కెట్లో లభించే మందుల ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించలేము. ఈ సందర్భంలో మీరు కరివేపాకుపై ఆధారపడవచ్చు. కరివేపాకు వేసి నానబెట్టిన నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.కంటి సమస్యలను దూరం చేస్తుంది: కరివేపాకులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. కరివేపాకులో నానబెట్టిన నీటిని తాగడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దృష్టి మెరుగుపడుతుంది. వివిధ రకాల కంటి సమస్యలను నివారిస్తుంది.జుట్టు సమస్యలు దూరం: కరివేపాకు జుట్టుకు చాలా మంచిదని అందరికీ తెలుసు. జుట్టు రాలే సమస్యను తక్షణమే తగ్గిస్తుంది. కరివేపాకును ఉపయోగించడం వల్ల జుట్టుకు పోషణ లభిస్తుంది. కరివేపాకును నీటిలో నానబెట్టి రోజూ తీసుకుంటే జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది. మందపాటి మరియు ముదురు జుట్టుకు దోహదం చేస్తుంది. కాలేయ ఆరోగ్యం: ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ఆరోగ్యకరమైన కాలేయం చాలా ముఖ్యం. కానీ బయటి ఆహారం, జీవనశైలి మార్పులు మరియు అనేక ఇతర అంశాలు కాలేయాన్ని దెబ్బతీస్తాయి. కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే కరివేపాకును కలుపుకోవాలి. కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లివర్ డ్యామేజ్‌ని నివారిస్తాయి. ఇంకా, కరివేపాకు కాలేయాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మన రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఫలితంగా, శరీరం వివిధ వ్యాధుల నుండి రక్షించబడుతుంది. రోజూ కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కడుపులో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. రక్తహీనత సమస్య పూర్తిగా తగ్గుతుంది. అంతేకాకుండా స్త్రీలకు రక్తహీనత సమస్యలు దూరం అవుతాయి. బహిష్టు సమయంలో నొప్పి తగ్గుతుంది. కరివేపాకులోని ఐరన్ కంటెంట్ రక్తాన్ని పెంచుతుంది. మరియు అనేక ఇతర సమస్యలను పరిష్కరిస్తుంది. కరివేపాకు రసం తీసి తాగవచ్చు. నేటి ఆధునిక ప్రపంచంలో చాలా మందిలో కొలెస్ట్రాల్ సమస్య పెరిగిపోయింది. మార్కెట్లో లభించే మందుల ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించలేము. ఈ సందర్భంలో మీరు కరివేపాకుపై ఆధారపడవచ్చు.

# ఈ ఆకుతో ఆ సమస్యలన్నీ పరార్...



మన జీవన విధానమే మనల్ని కాపాడుతుంది అని ఆయుర్వేదం చెబుతుంది. సమయానికి తినడం, సమయానికి పడుకోవడం, కాస్త వ్యాయామం మనల్ని అనారోగ్యానికి దూరంగా ఉంచుతాయి. ఇక మన ఇళ్ల పక్కన దొరికే.. రకరకాల ఆకులు.. చాలా రకాల రోగాలను తరిమి కొట్టేందుకు ఉపయోగపడతాయి. అందులో ముందుగా చెప్పుకోవాల్సింది మునగాకు గురించింది. మునగాకు బ్లడ్ ప్రెజర్‌ను అదుపులో ఉంచుంది. ఎముకలను బలవర్థంగా మార్చుతుంది. తిన్న ఫుడ్ మంచిగా జీర్ణమయ్యేందుకు ఉపయోగపడుతుంది. ఇంకా మునగాకు వల్ల ఏం ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. మునగాకులో బీటాకెరొటిన్ బాగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం.ఈ ఆకుల నుంచి ఐరన్ దండిగా లభిస్తుంది. పప్పు, కూర, వేపుడు, పొడి ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే ఎనీమియా సమస్యను తరిమికొట్టొచ్చు. పాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం మునగాకులో ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం శరీరానికి అందుతుంది. దీన్ని పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు రావు. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా పనిచేస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే గుణం ఉంటుంది. దీనిలోని పీచు తిన్న ఫుడ్ త్వరగా జీర్ణమయ్యేందుకు సాయపడుతుంది. అంతేకాదు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ డైట్‌లో దీన్ని చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా పుష్కలంగా ఉంటుంది. దీన్ని తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వీటిలోని పొటాషియం బీపీని తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయులను క్రమబద్ధీకరిస్తుంది. షుగర్ పేషెంట్స్ ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్యను ఎదుర్కొనవచ్చు. మునగలోని ఫైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను తరిమికొట్టి.. రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దెబ్బతిన్న కాలేయ కణాలను సరిచేయడానికి, ఆక్సీకరణ స్థాయిలను తగ్గించడానికి, ప్రోటీన్ స్థాయిలను మెరుగుపరచడానికి మునగ ఆకు మీకు చక్కగా ఉపయోగపడుతుంది.

# చర్మం పాలిపోయినట్లు కనిపిస్తున్నాయా...?



శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గినప్పుడు రక్తహీనత తలెత్తుతుంది. రక్తహీనత వల్ల ఆక్సిజన్ తగినంత మొత్తంలో శరీరంలోని అన్ని భాగాలకు చేరదు. దీంతో శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయి తగ్గితే, గోర్లు, చర్మం పాలిపోయినట్లు, అలసట, బలహీనత, తలనొప్పి, శరీరం బరువు తగ్గడం, చేతులు, కాళ్ళు చల్లగా ఉండటం, శ్వాసకోశ సమస్యలు, నిద్రలేమి, హృదయ స్పందన పెరగడం వంటి పలు సమస్యలు తలెత్తుతాయి.. శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గినట్లయితే ఐరన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. రెడ్ మీట్, చేపలు, చికెన్, పప్పులు, పచ్చి కూరగాయలు, గింజలు అధికంగా తినాలి. ఐరన్‌తోపాటు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు ముఖ్యమైనవి. విటమిన్ సి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. విటమిన్ సి ప్రధానంగా ఐరన్‌ను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇందుకు సిట్రస్ పండ్లను తినవచ్చు. హిమోగ్లోబిన్ స్థాయి తగ్గితే విటమిన్ %దీ%12 ఉన్న ఆహారం తీసుకోవాలి. ఈ పోషకం రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. గుడ్లు, పాల ఉత్పత్తులు, సముద్రపు ఆహారంలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. శరీరంలో ద్రవం తక్కువగా ఉన్నప్పుడు, రక్త సాంద్రత తగ్గుతుంది. రక్తపోటు కూడా తగ్గుతుంది. డీహైడ్రేషన్ వల్ల రక్తహీనత సమస్య కూడా పెరుగుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి, వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి పుష్కలంగా నీరు తాగాలి.టీ, కాఫీలకు దూరంగా ఉండాలి. పెద్ద మొత్తంలో టీ లేదా కాఫీ తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎండుద్రాక్ష రసాన్ని పానీయంగా తీసుకోండి. ఈ రసం తీసుకోవడం వల్ల రెండు వారాల్లో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. వ్యాయామం లేకుండా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోలేరు. యోగా హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. అంతేకాకుండా, శరీరంలోని ప్రతి భాగానికి తగినంత ఆక్సిజన్ అందుతుంది. ఇది శారీరక బలహీనతను కూడా నివారిస్తుంది.




# ఉత్పలదేవిగా ఎవర్‌గ్రీన్ బ్యూటీ..

## టాలీవుడ్ లోకి మీరా జాస్మిన్ రీఎంట్రీ

టైటిల్ స్టోరీ గ్లింప్స్, క్వీన్ శ్వాగ్ గ్లింప్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత 'శ్వాగ్' మేకర్స్ ఎవర్‌గ్రీన్ బ్యూటీ మీరా జాస్మిన్‌ను ఉత్పల దేవిగా పరిచయం చేశారు. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో మీరా జాస్మిన్ హెవీ జ్యువెలరీ డిజైనర్ వేర్‌లో రాణిలా కనిపిస్తుంది. ఆమె క్యారెక్టర్‌కు ఇది పెర్ఫెక్ట్ లుక్. కొంత బ్రేక్ తీసుకున్న మీరా జాస్మిన్ చాలా కాలం తర్వాత ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుంది. శ్రీవిష్ణు, హసిత్ గోలి కాంబినేష లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఔట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'శ్వాగ్' శ్రీవిష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ సినిమా. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.



# రామ్ చరణ్ కూతురికి 'కల్కి' టీమ్ గిఫ్ట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురు క్లింకారకు కల్కి మేకర్స్ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. ప్రభాస్ నటిస్తున్న పాన్ వరల్డ్ చిత్రం కల్కి. ఇటీవల ఈ సినిమాలోని బుజ్జి స్పెషల్ వాహనాన్ని పరిచయం చేశారు. ఈ బుజ్జి వాహనాన్ని పలువురు సెలబ్రెటీస్ కూడా డ్రైవ్ చేశారు. బుజ్జి అండ్ భైరవ పేరుతో యానిమేషన్ టీజర్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. ఇది, చిన్న పిల్లలను బాగా ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో బుజ్జి వాహన బొమ్మలు, భైరవ స్టిక్కర్స్, టీ షర్ట్స్‌ను విక్రయిస్తున్నారు మేకర్స్. వాటిని సెలబ్రిటీ పిల్లలకూ గిఫ్టులుగా పంపిస్తున్నారు. తాజాగా రామ్ చరణ్ కూతురు క్లీంకారకు కూడా ఈ బహుమతులు పింపించారు. దీంతో 'థ్యాంక్స్ కల్కి టీమ్. ఆల్ ది బెస్ట్' అంటూ బుజ్జి బొమ్మతో క్లీంకార ఆడుకుంటున్న ఫొటోను ఉపాసన ఇన్‌స్టా షేర్ చేశారు. కాగా కల్కి మూవీపై అభిమానులతోపాటు, సినీ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.






# మంచు మనోజ్ వాట్ ది ఫిష్ టీం ఇదే..

# సంయూ పోస్టర్లు వైరల్




రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్టుల్లో ఒకటి **What The Fish..** మనం మనం బరంపురం..ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీకి వరుణ్ (డెబ్యూ డైరెక్టర్) కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన ఈ సినిమా అనౌన్స్ మెంట్ పోస్టర్.. మూవీ డార్క్ కామెడీ-హై ఆక్టేన్ థ్రిల్లింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ నుంచి క్రేజ్ లుక్స్‌తోపాటు కొత్త అప్‌డేట్స్ షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీలో అదితీ కర్నావత్, సుస్మిత ఛటర్జీ, హరినాథ్ పొలిచెర్ల, సత్య కీలక పాత్రల్లో నటిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ పాత్రలో పోస్టర్లను కూడా రిలీజ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో నిహారిక కొణిదెల యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో అష్టలక్ష్మి (ఏఎస్‌హెచ్) పాత్రలో కనిపించబోతున్నట్టు ఇప్పటికే ఓ వార్త తెలిరపైకి వచ్చింది. నిహారిక డాలర్ బ్యాక్‌డ్రాప్‌లో మెస్మరైజింగ్ వాక్‌తో వస్తున్న విజువల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని 6ix Cinemas బ్యానర్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శక్తికాంత్ కార్తీక్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నేను సినిమా చేసి చాలా రోజులైంది.. కానీ ఇన్నాళ్లూ నేను మీ అందరి ప్రేమను కలిగి ఉండేలా ఆశీర్వదించబడ్డాను. మీ ప్రేమను తిరిగి ఇచ్చే సమయం ఆసన్నమైంది. ఇదిగో నా కొత్త సినిమా ప్రకటిస్తున్నా. మీ అందరికీ క్రేజీ అనుభూతిని పంచే క్రేజీ సినిమా **WhatThe Fish** అంటూ మనోజ్ ఇప్పటికే మూవీ లవర్స్‌లో జోష్ నింపాడు. చాలా కాలానికి మరో అప్‌డేట్ రావడంతో ఖుషీ అవుతున్నారు మనోజ్ ఫ్యాన్స్. మంచు మనోజ్ దీంతోపాటు డెబ్యూ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వంలో 'అహం బ్రహ్మాస్మి' సినిమా చేస్తున్నాడు.

# బ్రిటన్ నుంచి భారత్‌కు 100 టన్నుల బంగారం..!

న్యూఢిల్లీ : బ్రిటన్‌లో ఉంచిన తన పసిడి నిల్వల నుంచి 100 మెట్రిక్ టన్నుల (లక్ష కిలోల) పసిడిని దేశీయ ఖజానాకు భారత్ చేర్చినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), సంబంధిత సంస్థలు ఈ ప్రక్రియను అత్యంత నిగూఢంగా నిర్వహించినట్లు తెలిసింది. దేశీయంగా ముంబయి, నాగ్‌పూర్‌లలో అత్యంత భద్రత కలిగిన ప్రదేశాల్లో వీటిని నిల్వఉంచినట్లు సమాచారం. 1991 తర్వాత భారత్ భారీగా, తన పసిడి నిల్వలను తరలించిన ఘటనల్లో ఇది ఒకటిగా చెబుతున్నారు. 1991లో విదేశీ మారకపు నిల్వలు తగ్గిపోవడంతో, పెద్ద మొత్తంలో పసిడిని భారత్ తనఖా పెట్టిన సంగతి విదితమే. అప్పట్లో ఇందుకోసం బంగారాన్ని బయటకు తరలించారు. అధికారిక గణాంకాల ప్రకారం.. 2023-24లో మనదేశం వద్ద పసిడి నిల్వలు 27.46 మెట్రిక్ టన్నులు పెరిగి 882 మెట్రిక్ టన్నులకు చేరాయి. ఇందులో చాలా భాగాన్ని విదేశాల్లో భారత్ నిల్వ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఇతర దేశాల తరహాలోనే బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద భారత్ కూడా తన పసిడి నిల్వల్లో కొంతమేర ఉంచింది. తాజాగా బ్రిటన్ నుంచి మన దేశానికి తరలించిన 100 మెట్రిక్ టన్నులతో కలిపితే, దేశీయంగా అధీకృత పసిడి నిల్వలు 408 మెట్రిక్ టన్నులకు చేరాయి. తద్వారా దేశీయంగా, అంతర్జాతీయంగా భారత పసిడి నిల్వలు ఇంచుమించు సమాన స్థాయిలకు చేరినట్లు అయ్యింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన వార్షిక నివేదికలో భారత్‌లో 308 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలను నోట్ల జారీకి దన్నుగా పక్కన పెట్టినట్లు వెల్లడించింది. మరో 100.28 టన్నుల బంగారాన్ని బ్యాంకింగ్ విభాగ ఆస్తులుగా ఇక్కడ ఉంచారు. విదేశాల్లో 413.79 మెట్రిక్ టన్నుల మేర భారత్‌కు పసిడి నిల్వలు ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. విదేశాల్లో నిల్వలను క్రమంగా తగ్గించుకుని, దేశీయంగా నిల్వ ఉంచుకోవాలనే నిర్ణయాన్ని ఆర్‌బీఐ తీసుకున్నట్లుగా ఆ వర్గాలు చెబుతున్నాయి. ఇందువల్ల పసిడి నిల్వకు వెచ్చించే వ్యయాలు కూడా తగ్గుతాయి. ఇందులో చాలా భాగాన్ని విదేశాల్లో భారత్ నిల్వ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఇతర దేశాల తరహాలోనే బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద భారత్ కూడా తన పసిడి నిల్వల్లో కొంతమేర ఉంచింది.



## లక్షకు పైగా టెస్లా కార్ల రీకాల్..





అమెరికాకు చెందిన ప్రముఖ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా పెద్దఎత్తున కార్లను రీకాల్ చేపట్టింది. సీట్ బెల్ట్ వార్నింగ్ సిస్టమ్ పనితీరులో లోపాలు తలెత్తిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. 1,25,000లకు పైగా వాహనాలను వెనక్కి రప్పిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. 2012-2024 మధ్య తీసుకొచ్చిన ఎస్ మోడల్, 2015-2024 మధ్య లాంచ్ చేసిన ఎక్స్ మోడల్, 2017-2023 తీసుకొచ్చిన మోడల్ 3, 2020-2023 మధ్య వచ్చిన వై మోడళ్లను రీకాల్ చేస్తున్నట్లు టెస్లా పేర్కొంది. సాఫ్ట్‌వేర్‌లో సమస్య కారణంగా వీటిని వెనక్కి రప్పిస్తున్నట్లు తెలిపింది. సాధారణంగా సీటు బెల్టు ధరించని డ్రైవర్లకు రిమైండర్ సిగ్నల్‌లను అందించాల్సి ఉంటుంది. పైన పేర్కొన్న మోడళ్లలోని కొన్ని వాహనాల్లో ఈ సిగ్నల్స్ సమయానికి అందడం లేదని, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని టెస్లా పేర్కొంది. ఈ తరహా లోపం కారణంగా ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటివరకు సీట్ బెల్ట్ వార్నింగ్ సమస్యతో ప్రమాదాలు జరిగినట్లు తమ దృష్టికి రాలేదని టెస్లా పేర్కొంది. నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్‌కు అందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మరోవైపు యాక్సిలరేటర్ పెడల్ సమస్య కారణంగా గత నెలలో టెస్లా 3,878 సైబర్ ట్రక్కులను రీకాల్ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికాలో దాదాపు 2.2 మిలియన్ వాహనాలను టెస్లా రీకాల్ చేసింది.

## వాణిజ్య ఎగుమతుల్లో ఏపీ జోష్....!



వాణిజ్య ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ మరోసారి దూకుడు ప్రదర్శించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా తగ్గినా రాష్ట్రంలో 2.63 శాతం వృద్ధి నమోదు కావడం ఇందుకు నిదర్శనం. 2022-23లో రూ.1,59,368.02 కోట్లుగా ఉన్న రాష్ట్ర వాణిజ్య ఎగుమతుల విలువ 2023-24కి రూ.1,63,562.68 కోట్లకు చేరినట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో పేర్కొంది. ఎగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల ఎగుమతులు క్షీణించినా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఎగుమతుల్లో వృద్ధి నమోదైందని అధికారులు వెల్లడించారు. సుదీర్ఘ తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర ఆధారిత ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకోవడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలు సత్ఫలితాలను అందిస్తున్నాయి. ఆయన అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర ఎగుమతుల విలువ రూ.98,983.95 కోట్లుగా ఉంది. వాణిజ్య ఎగుమతులు గత ఐదేళ్లలో 65.24 శాతం వృద్ధి చెంది రూ.1,63,562.68 కోట్లకు చేరాయి. అంటే.. ఏటా సగటున 13.04 శాతం వృద్ధి నమోదు చేయడం ద్వారా ఐదేళ్లలో ఎగుమతులు రూ.64,578.73 కోట్లకు పెరిగాయి. 2018-19 నాటికి దేశవ్యాప్త ఎగుమతుల్లో రాష్ట్రం 9వ స్థానంలో ఉంది. ఇప్పుడు 4.52 శాతం వాటాతో 6వ స్థానంలోకి ఎగబాకడం విశేషం. 2030 నాటికి 10 శాతం మార్కెట్ వాటాతో టాప్-3 రాష్ట్రాల్లో ఒకటిగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. దీనికనుగుణంగా పలు కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్‌ను ఏర్పాటు చేసింది. ఆయా దేశాలకు చేస్తున్న ఎగుమతుల్లో ఇతర ఉత్పత్తుల ఎగుమతికి ఉన్న అవకాశాలను గుర్తిస్తోంది. వాటిని అందిపుచ్చుకునే విధంగా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.25,000 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేస్తోంది. ఇందులో రామాయపట్నం పోర్టు ఈ ఏడాది, మిగిలిన మూడు పోర్టులు 2025 నాటికి అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా నిర్మించే నాలుగు పోర్టుల ద్వారా అదనంగా లక్ష మందికి ఉపాధి లభించనుంది. దీంతో రాష్ట్ర జీడీపీ, ప్రజల తలసరి ఆదాయంలో గణనీయ వృద్ధి నమోదవుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

## అదరగొట్టిన అదానీ గ్రూప్...!




న్యూఢిల్లీ : యాపిల్స్ నుంచి ఎయిర్‌పోర్టుల వరకు వివిధ బిజినెస్‌లలో ఉన్న అదానీ గ్రూప్ కిందటి ఆర్థిక సంవత్సరంలో రూ.30,767 కోట్ల నికర లాభం (లిస్టెడ్ కంపెనీల ప్రాఫిట్) సాధించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రూ.19,833 కోట్లతో పోలిస్తే 55 శాతం పెరిగింది. వచ్చే పదేళ్లలో 90 బిలియన్ డాలర్ల (రూ.7.47 లక్షల కోట్ల) క్యాపెక్స్ చేస్తామని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు కుదేలైన అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు, ఆ తర్వాత నెమ్మదిగా కోలుకున్నాయి. 2023-24 లో అప్పులు తగ్గించుకోవడం, తనఖాలో ఉన్న ప్రమోటర్ల వాటాను తగ్గించుకోవడం, కీలకమైన బిజినెస్‌లపై ఫోకస్ పెట్టడం వంటి స్ట్రాటజిక్ నిర్ణయాలను అదానీ గ్రూప్ తీసుకుంది. ఈ గ్రూప్ నికర లాభం గత ఐదేళ్లలో ఏడాదికి సగటున 54 శాతం చొప్పున పెరగడం విశేషం. అదానీ గ్రూప్ రెవెన్యూ కిందటి ఆర్థిక సంవత్సరంలో 6 శాతం తగ్గినా, ఇబిటా (ట్యాక్స్‌లు, వడ్డీలకు ముందు ప్రాఫిట్) మాత్రం 40 శాతం పెరిగి రూ.66,244 కోట్లకు చేరుకుంది. గ్రూప్ నికర అప్పులు (8 కంపెనీలుం సిమెంట్ బిజినెస్ కొనుగోలుకు చేసిన అప్పు) రూ.2.2 లక్షల కోట్ల దగ్గర నిలకడగా ఉన్నాయని, అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఈ నెంబర్ రూ.2.3 లక్షల కోట్లుగా ఉందని అదానీ గ్రూప్ పేర్కొంది.

## ఈ పథకాలు మహిళలకు ప్రత్యేకం..!



సంపాదించిన దాంట్లో ఎంతో కొంత పొదుపు చేసుకోవాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారు. వారి వారి ఆదాయాలకు అనుగుణంగా పొదుపు చేస్తుంటారు. అయితే ప్రతీ ఒక్కరూ తమ పెట్టుబడికి రక్షణతో పాటు మంచి ఆదాయం రావాలని ఆశిస్తుంటారు. రిస్క్ లేని పెట్టుబడుల కోసం అన్వేషిస్తుంటారు. అలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మరీ ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేకంగా ఎన్నో రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. పురుషులతో సమానంగా మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్న ప్రస్తుత తరుణంలో తాము సంపాదించిన మొత్తాన్ని ఇన్వెస్ట్ చేయాలనే ఆలోచనలో ప్రతీ ఒక్కరిలో పెరుగుతోంది. మరి మహిళల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న కొన్ని బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఒకటి. ఈ పథకం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లాగా పనిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 2023లో మహిళల కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద మహిళలకు పెట్టుబడులపై 7.50 శాతం చక్రవడ్డీ లభిస్తుంది. మహిళలు రూ.1000 నుంచి పెట్టుబడిని ప్రారంభించి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు.

ఉదాహరణకు, మీరు ఈ పథకంలో 50 వేల రూపాయలు పెట్టుబడి పెడితే, 2 సంవత్సరాల తర్వాత మీరు 58,011 రూపాయలు పొందుతారు. మహిళల కోసం తీసుకొచ్చిన మరో అద్భుతమైన పథకం సుకన్య సమృద్ధి యోజన.. రూ. 250లతో ఏదైనా పోస్టాఫీస్ లేదా బ్యాంకులో ఖాతాను ఓపెన్ చేయొచ్చు. ఈ పథకంలో పన్ను రాయితీ కూడా అందుబాటులో ఉంటుంది. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతంగా ఉంటుంది. 10 ఏళ్లలోపు ఆడబిడ్డలకు ఈ పథకంలో చేరొచ్చు. చిన్నారికి 20-21 ఏళ్లు నిండినప్పుడు ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న మరో అద్భుత పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్.. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే ఈ పథకంలో ఎక్కువ వడ్డీఇన పొందుతారు. ప్రస్తుతం, ఈ పథకం సంవత్సరానికి 7.1 శాతం వడ్డీని చెల్లిస్తోంది. మీరు ఈ పథకంలో కనీసం రూ. 500 పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి పరిమితి 1.5 లక్షల రూపాయల వరకు పెట్టొచ్చు. రూ. 1.5 లక్ష వరకు పన్ను రాయితీని పొందుతారు. మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఒకటి. ఈ పథకం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లాగా పనిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 2023లో మహిళల కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద మహిళలకు పెట్టుబడులపై 7.50 శాతం చక్రవడ్డీ లభిస్తుంది. మహిళలు రూ.1000 నుంచి పెట్టుబడిని ప్రారంభించి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు.

## 20 శాతానికి పైగా తగ్గిన సౌర ఫలకాల ఏర్పాటు....



సౌర విద్యుత్ అభివృద్ధి చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన అనే పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ పోర్టల్‌ను ప్రధాని 2022లో ప్రారంభించారు. అయితే రెండేళ్ల కాలంలోనే ఈ సౌర విద్యుత్ ఉత్పత్తయ్యే ఫలకాలు ఏర్పాటు బాగా తగ్గాయి. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో సౌర ఫలకాలు ఏర్పాటు సుమారు 26 శాతం మేర తగ్గింది. దీంతో సౌర విద్యుత్ 367 మెగావాట్లకు పడిపోయినట్లు తాజాగా ఇండియా రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ నివేదిక తెలిపింది. త్రైమాసికానికి సుమారు 10 శాతం మేర తగ్గుతూ.. ఏడాదికి 24 శాతం మేర సోలార్ ఇన్‌స్టాలేషన్‌లు తగ్గాయి. దీంతో విద్యుత్ కూడా 485 మెగావాట్ల నుండి.. 406 మెగావాట్లకు పడిపోయిందని ఈ నివేదిక తెలిపింది. కాగా, ఇంటికి, కర్మాగారాలకు సౌరఫలకాలు అమర్చి వాటి ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్‌ను వినియోగించుకోవచ్చు. ఇలా ఏర్పాటయ్యే సౌరవిద్యుత్ గృహ అవసరాలకు, కంపెనీలకు కూడా వినియోగించుకోవచ్చు. సౌర విద్యుత్‌ను ప్రపంచంలో చాలాదేశాలు అభివృద్ధి చేసే దిశలో ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ఆస్ట్రేలియా ముందువరసలో ఉంది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో సౌర ఫలకాలు ఏర్పాటు సుమారు 26 శాతం మేర తగ్గింది. దీంతో సౌర విద్యుత్ 367 మెగావాట్లకు పడిపోయినట్లు తాజాగా ఇండియా రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ నివేదిక తెలిపింది. త్రైమాసికానికి సుమారు 10 శాతం మేర తగ్గుతూ.. ఏడాదికి 24 శాతం మేర సోలార్ ఇన్‌స్టాలేషన్‌లు తగ్గాయి. దీంతో విద్యుత్ కూడా 485 మెగావాట్ల నుండి.. 406 మెగావాట్లకు పడిపోయిందని ఈ నివేదిక తెలిపింది. దీంతో సౌర విద్యుత్ 367 మెగావాట్లకు పడిపోయినట్లు తాజాగా ఇండియా రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ నివేదిక తెలిపింది.

## రూ.10 లక్షల కోట్ల మొండి బాకీలు వసూలయ్యాయ్



**న్యూఢిల్లీ :** సంస్కరణలు, మెరుగైన పాలన ద్వారా మోదీ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేసిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీనివల్ల 2014-23 మధ్య కాలంలో రూ.10లక్షల కోట్లకు పైగా మొండి బాకీలను బ్యాంకులు వసూలు చేశాయని పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాదాపు 1,105 బ్యాంకు మోసాల కేసులను విచారించిందని, దీని ఫలితంగా రూ.64,920 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశామని శుక్రవారం వెల్లడించారు. 2023 డిసెంబరు నాటికి రూ.15,183 కోట్ల ఆస్తులను ప్రభుత్వ రంగ బ్యాంకులకు తిరిగి అప్పగించినట్లు పేర్కొన్నారు. 'సమగ్ర, దీర్ఘకాలిక సంస్కరణల ద్వారా బ్యాంకింగ్ రంగాన్ని మోదీ ప్రభుత్వం మలుపు తిప్పింది. ఇటీవల భారత బ్యాంకింగ్ రంగం రూ.3 లక్షల కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఇది ఒక కీలక మైలు రాయి' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. మొండి బాకీలను వసూలు చేయడంలో ఎలాంటి ఉదాసీనతా లేదని, ఈ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. నిరర్థక ఆస్తులను పారదర్శకంగా గుర్తించడం, వాటిని పరిష్కరించడం, బ్యాంకులకు పెట్టుబడి సాయం లాంటివి అమలు చేసినట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంలో రాజకీయ జోక్యాన్ని తగ్గించినట్లు తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్‌కు దేశంలోని బ్యాంకులు మద్దతునిస్తాయని మంత్రి పేర్కొన్నారు. అందరికీ ఆర్థిక సేవలను అందించేందుకు ఈ రంగానికి మరింత సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని సీతారామన్ వెల్లడించారు.

# నీరవ్ మోడీ, మాల్యా పరారీకి

# దర్యాప్తు సంస్థలే కారణం



ముంబై: సరైన సమయంలో దర్యాప్తు సంస్థలు అరెస్టు చేయకపోవడం వల్లే కోట్లాది రూపాయల ఆర్థిక కుంభకోణాలకు పాల్పడిన నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా లాంటి నిందితులు దేశం విడిచి పారిపోగలిగారని ఒక ప్రత్యేక కోర్టు వ్యాఖ్యానించింది. మనీలాండరింగ్ కేసును ఎదుర్కొంటున్న వ్యోమేష్ షా అనే వ్యక్తి తన బెయిల్ షరతులను సవరించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ప్రత్యేక న్యాయమూర్తి ఎంజి దేశ్‌పాండే ఇటీవల ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరంటూ విధించిన షరతును తొలగించాలని కోరుతూ వ్యోమేష్ షా దాఖలు చేసిన పిటిషన్‌ను మే 29న ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించింది. ఇందుకు సంబంధించిన పూర్తి ఉత్తర్వులు సోమవారం అందుబాటులోకి వచ్చాయి. వ్యోమేష్ షాకు అనుమతిస్తే నీరవ్ మోడీ, విజయ్ మాల్యా, మెహుల్ చోక్సీ పరిస్థితులు ఎదురవుతాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) ఈ సందర్భంగా వాదించింది. ఇడి వాదనపై న్యాయకూర్తి అభ్యంతరం తెలిపారు. ఈ వాదనపై తాను తీవ్రంగా ఆలోచించానని, సరైన సమయంలో అరెస్టు చేయకపోవడం వల్లనే ఆర్థిక కుంభకోణాలకు పాల్పడిన నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా దేశం విడిచి పారిపోయానని తాను భావిస్తున్నానని న్యాయమూర్తి అన్నారు. సమన్లకు స్పందించి కోర్టుకు హాజరైన షాకు బెయిల్ లభించిందని, విదేశాలకు వెళ్లేందుకు ఆయన పలుసార్లు దరఖాస్తు చేసుకున్నారని న్యాయమూర్తి పేర్కొన్నారు. షా కేసును నీరవ్ మోడీ, విజయ్ మాల్యా, మెహుల్ చోక్సీ కేసులతో పలోల్చకూడదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. కోట్లాది రూపాయల పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన మేనమామ మెహుల్ చోక్సీ ప్రధాన నిందితులు. నీరవ్ మోడీ ప్రస్తుతం బ్రిటన్‌లో జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. చోక్సి ఆంటిగ్వాలో తలదాచుకున్నాడు. రూ. 900 కోట్ల మేరకు బ్యాకు రుణాన్ని ఎగవేసిన కేసులో నిందితుడైన విజయ్ మాల్యా లండన్‌లో ఉంటున్నాడు. ఈ కేసును ఇడి, సిబిఐ దర్యాప్తు చేస్తున్నాయి.

## బక్రీద్ కు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్: ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు చేసుకునే బక్రీద్ పండుగ సెలవును తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం ఈ పండుగ జూన్ 17న ప్రకటించింది. అయితే అర్ధచంద్రాకార నెలవంక దర్శనంపైనే పండుగ తేదీ నిర్ధారణ కానున్నది. నెలవంక జూన్ 7న కనిపిస్తే బక్రీద్ జూన్ 17 ఉంటుంది. లేకుంటే జూన్ 18న ఉంటుంది. బక్రీద్ పండుగకు ముందే వివిధ దుకాణాలలో అమ్మకాలు ఊపందుకున్నాయి. బక్రీద్ కు ముందే పశు వర్తకులు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, యూపీ, మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు వస్తున్నారు. వారంతా తాత్కాలిక మార్కెట్లలో తమ జీవాలను అమ్ముతున్నారు. బక్రీద్ పండుగకు సెలవు ఇవ్వడంతో పాటు జూన్ 25న వచ్చే ఈద్–ఈ–ఘదీర్ కు కూడా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల ధుల్ హిజా 10 రోజున బక్రీద్ పండుగ చేసకుంటారు. నాడు మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు నమాజ్ చేస్తారు. గత ఏడాది ఖుర్బానీకి జంతువుల డిమాండ్ బాగా ఉండింది. నెలవంక దర్శనం మీద బక్రీద్ ఏ రోజనేది ఆధారపడి ఉంటుంది కనుక బక్రీద్ పండుగ రోజును అటుయిటుగా తెలంగాణ ప్రభుత్వం మార్చే అవకాశం కూడా ఉంది. ముస్లింలు బక్రీద్ ను 'ఈద్ అల్–అధా' అని కూడా పిలుస్తారు.

# ఇది మంచి పద్ధతి కాదు..

## జైరామ్ రమేష్‌కు సీఈసీ అక్షింతలు




న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దేశ వ్యాప్తంగా 150 మంది జిల్లా మెజిస్ట్రేట్‌లకు ఫోన్ చేసి వారిని ప్రభావితం చేశారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ చేసిన వ్యాఖ్యలపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఘాటుగా స్పందించారు. వదంతులు వ్యాప్తి చేయడం, ప్రతి ఒక్కరిని అనుమానించడం సరికాదని అన్నారు. " ఎవరైనా ఒకరు అందర్నీ (జిల్లా మెజిస్ట్రేట్లు/రిటర్నింగ్ అధికారులు) ప్రభావితం చేయగలుగుతారా? ఇదెవరు చేశారో మాకు చెప్పండి. ఆ పనిచేసిన వ్యక్తిని మేము శిక్షిస్తాం. వదంతులు సృష్టించడం ప్రతి ఒక్కరిని అనుమానించడం ఎంతమాత్రం మంచిది కాదు" అని రాజీవ్ కుమార్ సోమవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు జరగనున్న ఎన్నికల కౌంటింగ్ కు ముందు సీఈసీ ఈ సమావేశం ఏర్పాటు చేశారు. కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా పార్టీల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులను పరిగణన లోకి తీసుకున్నామని సీఈసీ చెప్పారు. వాటన్నింటినీ పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. కంట్రోల్ యూనిట్స్ కదలికలను సీసీటీవీ కెమెరా ద్వారా మానిటరింగ్ చేయాలని కోరారని, ఆ పని తాము చేస్తామని వివరించారు.

# గాలిలో విమానాలు ఢీకొని పైలట్ మృతి



లిస్బన్ : దక్షిణ పోర్చుగల్‌లో జరుగుతున్న ఎయిర్‌షోలో రెండు విమానాలు ఢీకొని ఓ పైలట్ మృతి చెందగా, మరోపైలట్ తీవ్రంగా గాయపడ్డారు. బెజాలో ఆదివారం జరుగుతున్న ఎయిర్‌షోలో ఈ ప్రమాదం జరిగింది. మొత్తం ఆరు విమానాలు విన్యాసాలు ప్రదర్శిస్తుండగా, ఒకటి వేగంగా పైకి దూసుకెళ్లి మరోదాన్ని ఢీకొట్టింది. దీంతో రెండు విమానాలు కుప్పకూలాయి. ఒకటి ఎయిర్‌బేస్‌కు ఆవల పడగా, మరొకటి సమీపంలో కుప్ప కూలింది. దర్యాప్తు చేసి ప్రమాదానికి కారణాలేమిటో గుర్తిస్తామని పోర్చుగల్ రక్షణ మంత్రి మనో మెలో తెలిపారు. పోర్చుగల్, స్పెయిన్‌కు చెందిన పైలట్లతో కూడిన యాక్ స్టార్స్ అనే ఏరోబాటిక్ గ్రూప్ ఈ వైమానిక విన్యాసాలను ప్రదర్శిస్తోంది. వీటిలో పాల్గొన్న విమానాలన్నీ యాకోవ్లెవ్ యాక్ 52 రకానికి చెందినవి. మరణించిన పైలట్ స్పెయిన్‌కు చెందిన వ్యక్తి కాగా, గాయపడిన పైలట్ పోర్చుగల్ పౌరుడు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను ఓ వీక్షకుడు తన కెమెరాలో బంధించి ఎక్స్‌లో పోస్ట్ చేయగా, అది వైరల్ అవుతోంది.

# వారానికి ఓ సారైనా ఫోన్ రిస్టార్ట్ చేయండి: ఎన్ఎస్ఏ

న్యూఢిల్లీ: ఆండ్రాయిడ్, ఐఫోన్ల ఉపయోగించేవారు వారానికి ఒక్కసారైనా తమ ఫోన్లను రిస్టార్ట్ చేసుకోవాలని నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ(ఎన్ఎస్ఏ) తెలిపింది. ఈ ఫోన్ల ద్వారా అమెరికాలో రాజకీయ నాయకులు, ప్రజల మీద గూఢచర్యం చేస్తున్నట్లు ఎడ్వర్డ్ స్నోడెన్ అనే సంస్థ హెచ్చరించింది. ఫోను భద్రంగా ముప్పులు కలిగించకుండా ఉండాలంటే వారంలో ఒక్కసారైనా స్మార్ట్ ఫోన్లను రీస్టార్ట్ చేయాలని జాతీయ భద్రత సంస్థ(ఎన్ఎస్ఏ) డాక్యుమెంట్ వెల్లడించినట్లు ఫోర్బ్స్ తెలిపింది. అలా చేయడం వల్ల మాల్వేర్ లు, ముప్పులు లేకుండా భద్రంగా ఉంటుందని వివరించింది. లక్షితులను లక్ష్యం చేసుకోడానికి జీరో–డే ఎక్స్ ప్లాయిట్స్ ను పెగాసస్ స్పైవేర్ కూడా ఉపయోగిస్తున్నది. డాక్యుమెంట్ లో పేర్కొన్న ఫోన్ లు 2010 కంటే ముందటి ఫోన్లు. అయినప్పటికీ డాక్యుమెంట్ లో పేర్కొన్న సలహాలకు ఇప్పటికీ విలువ ఉంది. ఫోన్లను రీస్టార్ట్ చేయడం వల్ల దాడుల నుంచి కాపాడుకోవచ్చు. ఆ డాక్యుమెంట్ ఇంకా అనేక సలహాలు కూడా ఇచ్చింది.

# విమానంలో యువకుని హల్‌చల్...


## అత్యవసర ల్యాండింగ్ తరువాత అరెస్ట్




ముంబై : కేరళ లోని కొజికోడ్ నుంచి బహ్రెయిన్‌కు బయలుదేరిన విమానంలో వెనక ద్వారం తెరవడానికి ఓ ప్రయాణికుడు ప్రయత్నించి నానా రభస చేశాడు. దీంతో ముంబైలో అత్యవసరంగా విమానాన్ని ల్యాండ్ చేసి ఆ నిందితుడిని అరెస్ట్ చేశారు. అధికారులు సోమవారం ఈ సంఘటన గురించి వివరించారు. నిందితుడు 25 ఏళ్ల అబ్దుల్ ముసావిర్ నాడుకండీ కేరళకు చెందిన వాడు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కొజికోడ్ నుంచి టేకాఫ్ కాగానే నిందితుడు లేచి విమానం వెనక్కి వెళ్లి అత్యవసర ద్వారం తెరవడానికి ప్రయత్నించాడు. అడ్డుకోబోయిన సిబ్బందిని తోటి ప్రయాణికులను దూషించి దౌర్జన్యం చేయబోయాడు. సిబ్బంది ఎలాగోలా నచ్చచెప్పి అతడ్ని తిరిగి తన సీటులో కూర్చోబెట్టారు. సిబ్బంది, ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దాంతో విమానాన్ని ముంబై ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా దింపివేశారు. అనంతరం అతడిని పోలీస్‌లు అరెస్ట్ చేశారు.

## పాక్‌కు రహస్యాలు చేరవేసిన కేసు...

# బ్రహ్మోస్ మాజీఇంజినీర్‌కు జీవిత ఖైదు



నాగ్‌పూర్ : పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు రహస్యాలు చేరవేసిన కేసులో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ మాజీ ఇంజినీర్ నిశాంత్ అగర్వాల్‌కు జీవిత ఖైదు పడింది. అధికారిక రహస్యాల చట్టం కింద నాగ్‌పూర్ జిల్లా కోర్టు ఈ శిక్ష విధించింది. దీనికింద అతడు 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షఅనుభవించాల్సి ఉంటుంది. అలాగే కోర్టు రూ.3 వేల జరిమానా విధించింది. నాగ్‌పూర్ లోని బ్రహ్మోస్ సంస్థకు చెందిన మిస్సైల్ కేంద్రం లోని టెక్నికల్ రీసెర్చి సెక్షన్‌లో నిశాంత్ విధులు నిర్వర్తించేవాడు. ఆ సమయంలో సంస్థకు చెందిన అత్యంత సున్నితమైన సాంకేతిక సమాచారాన్ని ఐఎస్ఐకు లీక్ చేశాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. 2018లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రకు చెందిన మిలిటరీ ఇంటిలిజెన్స్, ఉగ్రవాద నిరోధక బృందాలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అతడు అరెస్టయ్యాడు. తర్వాత పలు సెక్షన్ల కింద అతడిపై అభియోగాలు నమోదయ్యాయి. విచారణ అనంతరం తాజాగా నాగ్‌పూర్ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. డీఆర్‌డీఓ , రష్యా సంయుక్తంగా ఈ బ్రహ్మోస్ సంస్థను నిర్వహిస్తున్నాయి.

# బిజెపి సీనియర్ల భేటీ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మరి కొన్ని గంటల్లో వెలువడనున్న తరుణంలో బిజెపి సీనియర్ నాయకులు సోమవారం నాడిక్కడ సమావేశమయ్యారు. బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ కూటమికి భారీ విజయాన్ని సూచిస్తూ ఎగ్జిట్ పోల్స్ వెలువడడం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం పదవి నుంచి తప్పుకోవడం తథ్యమని ప్రకటిస్తూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను ప్రతిపక్ష ఇండియాకూటమి తిరస్కరిస్తూ వరుసగా సమావేశం కావడం నేపథ్యంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని విశ్లేషించేందుకు బిజెపి నాయకులు సమావేశమైనట్లు తెలుస్తోంది. ఈ సమావేశంపై బిజెపి నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా పాల్గొన్న ఈ సమావేశంలో ప్రతిపక్షాల వాదనను తిప్పికొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి చర్చినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కాగా..ఆదివారం ఎన్నికల కమిషన్‌ను కలుసుకున్న బిజెపి నాయకులు ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కించపరచడానికి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా హిసకు, అశాంతికి చేసే ప్రయత్నాలను నిరోధించాలని ఇసిని బిజెపి నాయకులు కోరారు. అంతేగాక ఇవిఎంలకు చెందిన ఓట్ల లెక్కింపునకు ముందుగానే పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు పూర్తి చేసి వాటి ఫలితాలను ప్రకటించాలని కూడా బిజెపి నాయకులు ఇసిని కోరారు. కౌంటింగ్ ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీచేయాలని, అవి అమలు జరిగేలా చూడాలని వారు ఇసిని కోరారు.



## పెళ్లిబృందం ట్రాక్టర్ బోల్తా..13 మంది దుర్మరణం



మధ్యప్రదేశ్ లోని రాజ్‌గఢ్ జిల్లాలో ఆదివారం రాత్రి పెళ్లి బృందంతో వెళ్తున్నట్రాక్టర్ బోల్తాపడి 13 మంది మృతి చెందారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఐదుగురు మహిళలు ఉన్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని మధ్యప్రదేశ్ లోని రాజ్‌గఢ్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని మెరుగైన చికిత్స కోసం భోపాల్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు జిల్లా కలెక్టర్ హర్ష్‌దీక్షిత్ చెప్పారు. రాజస్థాన్ లోని మోతీపురాకు చెందిన పెళ్లి బృందం మధ్యప్రదేశ్ లోని కులంపూర్‌లో జరిగే పెళ్లికి ట్రాక్టర్‌లో బయలుదేరారు. ట్రాక్టర్ ట్రాలీలో మహిళలు, చిన్నారులు మొత్తం 40 నుంచి 45 మంది వరకు ఉన్నారు. రాజ్‌గఢ్ జిల్లా లోని పిప్‌లోడి సమీపం లోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో దాని కింద నలిగి నలుగురు చిన్నారులతోసహా 13 మంది మరణించారని పోలీస్‌లు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు స్థానికుల సహాయంతో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించారు. పోస్ట్‌మార్టమ్ తరువాత మృతదేహాలను రాజస్థాన్ లోని మోతీపురా గ్రామానికి తరలించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ఎంపీ సిఎం మోహన్‌యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజస్థాన్ సిఎం భజన్‌లాల్ శర్మ కూడా ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఇంకా ప్రజల వద్ద రూ.7,755 కోట్ల విలువైన రెండు వేల నోట్లు: ఆర్బీఐ

న్యూఢిల్లీ: ఇంకా ప్రజల వద్ద రెండు వేల నోట్లు ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇప్పటికీ ప్రజల వద్ద రూ.7,755 కోట్ల విలువైన రెండు వేల నోట్లు ఉన్నట్లు పేర్కొంది. చెలామణిలో లేని ఈ నోట్లలో 97.82 శాతం బ్యాంకులకు తిరిగి వచ్చాయని సోమవారం వెల్లడించింది. రూ.2,000 నోట్ల చెలామణిని ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్బీఐ ప్రకటించింది. ఆ సమయంలో రూ.3.58 లక్షల కోట్ల విలువైన రెండు వేల నోట్లు సర్క్యులేషన్‌లో ఉన్నాయి. అయితే 2024 మే 31 నాటికి ఇంకా ప్రజల వద్ద ఉన్న రెండు వేల నోట్ల విలువ రూ.7.755 కోట్లకు తగ్గిందని ఆర్బీఐ సోమవారం తెలిపింది. 2023 మే 19 నుంచి ఇప్పటి వరకు 97.82 శాతం నోట్లు తిరిగి వచ్చాయని పేర్కొంది. కాగా, చెలామణిలో లేని రెండు వేల నోట్లను బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయడం లేదా మార్చుకునే సౌకర్యం దేశంలోని అన్ని బ్యాంక్ బ్రాంచ్‌లలో 2023 అక్టోబర్ 7 వరకు అందుబాటులో ఉంది. 2023 మే 19 నుంచి రిజర్వ్ బ్యాంక్ 19 కార్యాలయాల్లో కూడా రూ.2000 నోట్ల మార్పిడి సౌకర్యం ఉంది. 2023 అక్టోబరు 9 తర్వాత కూడా బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ కోసం ఈ నోట్లను ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాలు స్వీకరిస్తున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఇంకా కొంతమంది పోస్ట్ ద్వారానూ రూ. 2000 నోట్లను పంపుతున్నారని వెల్లడించింది. మరోవైపు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని 19 ఆర్బీఐ కార్యాలయాల ద్వారా రూ.2,000 నోట్ల డిపాజిట్ లేదా మార్పిడి జరుగుతున్నట్లు ఆర్బీఐ పేర్కొంది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com